తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# లింగ నిర్ధారణ పరీక్షల కేసులో మరో ఇద్దరు అరెస్టు



బంగారుపాళ్యం, జూన్ 1 ప్రభాతవార్త:
లింగ నిర్ధారణ కేసులో మరో ఇద్దరు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాపై పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారు అయ్యారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన చిత్తూరు మిట్టూరుకు చెందిన బి.సుధాకర్‌రెడ్డి, కెజి సత్రంకు చెంది నాగరాజులను సోమవారం అరెస్టు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ కత్తి నరసింహులు తెలిపారు. ముఠాగా ఏర్పడిన సభ్యులు గుట్టు చప్పుడు కాకుండా రాగిమానుపెంట పంచాయతీ చంద్రశేఖరపురం గ్రామ సమీపంలోని ఓ మామిడి తోటలో నిర్మాణంలో వున్న నివాస గృహంలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తు పట్టుబడ్డారు. ఈ కేసులో ఇప్పటికే చిత్తూరు నగరానికి చెందిన బి.పద్మావతి, చిత్తూరు ఎస్టేట్‌కు చెందిన జ్యోతి, కెజి సత్రంకు చెందిన ఆటోడ్రైవర్ జ్యోతీష్, బిఎల్ కండ్రిగ గ్రామంకు చెందిన పవన్‌కుమార్‌లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు సుధాకర్‌రెడ్డి, నాగరాజులను సోమవారం కాటప్పగారిపల్లి బస్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐ ప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ రెడ్డప్ప ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

# ఎమ్మెల్యే, కలెక్టర్ పంపిణీ



తిరుపతి కార్పొరేషన్, జూన్ 1 ప్రభాతవార్త:
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం ఉదయం తిరుపతి పట్టణంలోని ముత్యాల రెడ్డి పల్లిలో గల దుర్గా నగర్‌లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., సామాజిక భద్రత కల్పించే ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన సంక్షేమ పథకాలలో ఒకటిగా నిలిచిందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క జిల్లాకే నెలకు సుమారు రూ.120 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాలలో ఒకటని పేర్కొన్నారు. జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



టిటిడి ఆధ్వర్యంలోని నారాయణవనంలోని పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి గరుడవాహన సేవ వేడుకగా జరిగింది.

# భక్తుల బాధలు శివయ్యకే ఎరుక!

### అధికారులు స్పందించరు... ధర్మకర్త మండలి పట్టించుకోరు! -అవకాశం లేక వెనుదిరుగుతున్న భక్తులు



పని చేయని యాప్‌లతో ఖాళీగా ఉన్న కౌంటర్లు

శ్రీకాళహస్తి, జూన్ 1 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వస్తున్న భక్తులు ఇక్కడి అధికారుల నిస్సహాయత,ఉదాసీన వైఖరితో పూజలు చేయించు కోకుండానే వెనుదిరుగుతున్నారు. సోమవారం ఉదయం ప్రతి వారం రాహుకాల సమయంలో భక్తుల రద్దీ ఉంటుంది.రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రే శ్రీకాళహస్తి పట్టణం నిండా జనం నిండిపోతారు.ఇక్కడి భక్తుల బాధలను అధికారులు స్పందించరు. ఇక ధర్మకర్తల మండలి పట్టించుకోదు. భక్తుల బాధలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించుటకు, ఆలయాభివృద్ధికి సంబంధించి సకాలంలో చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వం సలహామండలిని నియమించింది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి కేవలం సమావేశాలు, ఎసిగదులకే పరిమితమయ్యారు. వారం రోజులుగా 'ఆన్‌లైన్ విధానంతో' భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.కానీ భక్తుల మనోవేదనను పట్టించుకునే దిక్కులేదు.

**సోమవారం పూజలు చేసుకోకుండానే వెనుదిరిగిన భక్తులు:**
సోమవారం అన్‌లైన్‌విధానం తీవ్ర మనోవేదనను కల్గించింది. సాధారణంగా సోమవారం ఉదయం 7.30 నుంచి 9 గంటల మధ్య పూజలు జరిపించు కుంటారు. ప్రస్తుతం అనాలోచిత విధానాలతో భక్తుల తిప్పలు వర్ణనాతీంగా మారింది. సోమవారం ఉదయం 5 నుంచి 7.30 వరకు 'మన మిత్ర'యాప్ పని చేయలేదు. ఇక క్యూయోస్కాన్ ద్వారా తీసుకుందామంటే అవి ఒక్కొక్కరికి కనీసం 7 నిముషాలు టైం తీసుకుంటుంది.అది కూడా ఒకరికి ఒకే టిక్కెట్లు వస్తుంది. ఐదారుమంది కుటుంబసభ్యులు పూజలు చేయించుకోవాలనుకుంటే టిక్కెట్లుకే కనీసం గంట పడుతుంది. మరి రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించు కోవాలంటే ఏం చేయాలి? సోమవారం ఉదయం అన్‌లైన్ పనిచేయకపోగా మనమిత్ర చేతులేత్తేసింది. అధికారులు,పాలకులు పట్టించుకోలేదు. ఆలయాధికారులు మేమేమి చేయాలి? ఇది ప్రభుత్వ నిర్ణయం అంటూ దాటవేసారు. సోమవారం ఉదయం భక్తులకు టిక్కెట్లు దొరకక పోవటంతో అసహనం వ్యక్తం చేసారు. దాంతో ఓపిక నశించిన భక్తులు బూతు పురాణాన్ని ప్రవచించారు. దాంతో భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కులేక పూజలు జరిపించుకోకుండానే వెనుదిరిగారు. ఓ వైపు రాహుకాలం మరో వైపు అభిషేకాలకు వచ్చినవారి మనోభావాలకు ఇబ్బంది ఏర్పడింది.మరి ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి?

## పంచాయతీల ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా పంచాయతీ అధికారి

చిత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త:
గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనకు చర్యలు చేపట్టడంతో పాటు పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఇతర వాణిజ్య సంస్థల నుండి చట్టబద్ధంగా వసూలు కావాల్సిన పన్నుల మొత్తంను సమగ్రంగా పునఃపరిశీలించి వసూలు చేయాలని డిప్యూటీ సిఎం, రాష్ట్ర పంచాయతీరాజ్, అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ సోమవారం రాష్ట్ర సచివాల యం నుండి జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ పంచాయతీల్లో నిధుల కొరత నెలకొనడంతో పారిశుధ్యం, మంచినీటి సరఫరా సమస్య, ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తులు, ఉద్యోగుల వేతనాలు తదితర సమస్యలు నెలకొన్నాయన్నారు. రాష్ట్రంలో వున్న గ్రామ పంచాయతీల్లో ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తు కోసం రూ.88 కోట్లు అవసరం అవుతున్నాయని, మరోవైపు పరిశ్రమలు, విద్యాసంస్థల వద్ద భారీ మొత్తంలో పన్నుల బకాయిలు రావాల్సివుందన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థల నుండి రావాల్సిన పన్నులపై సమగ్ర రీ-అసెస్‌మెంట్ చేపడితే వందల కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుందన్నారు. పన్నులు చెల్లించకుండా తప్పించుకునే వారిపై అధికారులు నిర్భయంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే రాజకీయ, ఇతర ఒత్తిళ్ళను ప్రభుత్వం ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రావు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీ పోర్టల్ ప్రారంభం అనంతరం పన్నుల వసూళ్ళలో గణనీయమైన మార్పులు వచ్చాయన్నారు. అలాగే నాన్‌టాక్స్ ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా పలు గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరిందన్నారు. ఒకే అసెస్‌మెంట్‌లో రూ.2 కోట్ల నుండి రూ.3.80 కోట్లకు ఆదాయం పెరిగిన ఉదాహరణలు కొన్నింటిని ఆయన ప్రస్తావించారు. అలాగే రెవెన్యూ జనరేషన్‌లో చిత్తూరు జిల్లాకు జాతీయ పంచాయతీ అవార్డులు లభించాయని, అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి రూ.4.5 కోట్ల ప్రోత్సా హక గ్రాంట్లు పొందగలిగామని ఆయన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు వివరించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 315 అర్జీలు..

### కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్ ,జూన్ 01 ప్రభాతవార్త :
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

# డిఎస్సీ పేరిట నిరుద్యోగులకు ప్రభుత్వం దగా




చిత్తూరుహెల్త్, జూన్ 1 ప్రభాతవార్త:
మెగా డిఎస్సీ పేరుతో ప్రభుత్వం నిరుద్యోగులు, యువతను దగా చేసిందని వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం రీజినల్ కో-ఆర్డినేటర్ హేమంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం ఆధ్వర్యంలో డిఎస్సీ అక్రమాలపై వైకాపా యువజన నాయకులు ఉరి తాళ్ళలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ డిఎస్సీ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని, డిఎస్సీ నియమకాలపై అభ్యర్థుల్లో ఎన్నో అనుమానాలు వున్నాయని, విద్యాశాఖ మంత్రికి చిత్తశుద్ధి వుంటే సత్వరం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిఎం చంద్రబాబునాయుడు జిమ్మిక్కులు, స్కామ్‌లు చేయడంలో సిద్ధ హస్తులని, ప్రజలు, నిరుద్యోగులను పలుమార్లు మోసం చేసిన సందర్భాలు పలుమార్లు ప్రత్యక్షంగా చూశామన్నారు. టెట్ కన్వీనర్‌గా ఎవరైతే వ్యవహరిస్తారో వారో డిఎస్సీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారన్నారు. అయితే సిఎం చంద్రబాబునాయుడు ఎస్ఐఆర్‌టి ద్వారా డిఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారన్నారు. డిఎస్సీలో మొదటి ర్యాంకు వచ్చిన అభ్యర్థికి పోస్టింగ్ ఇవ్వకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోందన్నారు. 3.36 లక్షల మంది డిఎస్సీ రాత పరీక్షలకు హాజరైతే 16,430 మందికి మాత్రమే సెలెక్టెడ్ మెసేజ్‌లు పంపించడం, మిగిలిన వారికి మెరిట్ జాబితాలు పంపించకపోవడం దుర్మార్గమన్నారు. డిఎస్సీ పోస్టులను సంతల్లో బర్రెలను అమ్మినట్లుగా మైండ్స్ యాజమాన్యం వేలం పెట్టి రూ.15 నుండి రూ.20 లక్షలకు అమ్మిన ఆడియో టేపులు బయటికి వచ్చిన విషయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం వైఎస్ఆర్‌సిపి యువత నాయకులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ యూత్ నాయకులు కిషోర్‌రెడ్డి, తేజేష్, శ్రీనివాసన్, చంద్రశేఖర్, సుబ్రమణ్యంనాయుడు, ధనరాజ్, తనీష్, మహేష్, గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోపు సమస్యలు పరిష్కారం

### - కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



చిత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త:
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అందిన సమస్యలను పరిశీలించి నిర్ణీత గడువులోపు పక్కాగా పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని .నూతన సమావేశభవనంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కుసుమకుమారిలు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. లబ్దిదారుల సంతృప్త స్థాయి పెంచే లక్ష్యంతో ప్రతి అర్జీని తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు జిల్లా నలుమూలల నుండి సమస్యలపై 191 అర్జీలు అందాయి.

# సంస్థాగత పదవులు ఏవీ!?

### -మహానాడు విజయవంతమైనా నేతల్లో కనిపించని జోష్



ప్రభాతవార్త-తిరుపతి:
పార్టీ వ్యవస్థాపన దినోత్సవం మహానాడు వర్చువల్‌గా నిర్వహించినా రెట్టింపు ఉత్సాహంతో నేతలు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసినా సంస్థాగత పదవులు కట్టబెట్టకపోవడంలో నేతలు నిరుత్సాహం చెందుతున్నారు. టిడిపి పసుపుపండుగ ముగిసి నాలుగురోజులు గడుస్తున్నా పదవుల ఊసేలేకపోవడంతో నిరుత్సాహంతో కొట్టుమిట్టాడుతున్నారు. కూటమి నేతృత్వంలోని టిడిపి ప్రభుత్వం వచ్చి రెండేళ్ళు గడుస్తున్నా పదవులు మాత్రం ఇవ్వకపోతుండటంతో సీనియర్‌లు అంతర్మథనం చెందుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 2014 మేనెలలో అధికారం చేపట్టడంతో నామినేటెడ్ పదవులకోసం తెలుగుతమ్ముళ్ళు తమ జాబితాను అధిష్టానంకు అందజేశారు. రెండేళ్ళు గడచిపోతున్నా కష్టపడిన వారికి మాత్రం పదవులు అందనిద్రాక్షలా మారాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు భర్తీచేసిన పలు కీలకమైన నామినేటెడ్ పదవుల్లో సొంత జిల్లాలో తిరుపతి,చిత్తూరుజిల్లాల్లో నేతలకు పదవులు ఇచ్చారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో మూడునాలుగుదశాబ్ధాలుగా పార్టీకోసం కష్టపడిన నేతలే ఉన్నారు. వీరంతా ఇప్పుడు పార్టీలో కీలకమైన సంస్థాగత పదవులు చేజిక్కించుకోవడానికి ఉత్సాహంతో ఉన్నారు. పార్టీలో ఉంటూ ప్రజలకు ,కార్యకర్తలకు దూరంగానే ఉన్నారనే భావన సిఎం చంద్రబాబు వద్దకు చేరింది. సిఎం సొంత జిల్లాలో పార్టీని నమ్ము కున్న నేతలు చాలామంది వరకు ఉన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వీరంతా ఇప్పటికీ టిడిపిని వీడటానికి ససేమిరా అంటున్నారు. అయితే విశ్వాసపాత్రులైన నాయకులను గుర్తించి పదవులు కట్టబెట్టకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. గత ఐదేళ్ళలో పార్టీని వీడిన నేతలు లేకపోలేదు. పార్టీపై విసిగి ,అధినేత తీరుతో అలిగిన నేతలను బుజ్జగించే వారే లేకపోయారు. ఇతర పార్టీల నుండి అవకాశరాజకీయాలకోసం టిడిపికి వచ్చిన వారికి అందలాలు వేయడం ఇప్పటికీ జీర్ణించు కోలేకపోతున్నారు. పదవులు కోసం యువత, పార్టీలో సీనియర్ నాయకులు తమ జాబితాను ఏకంగా అధినేతకే అందజేశారు. అందరికీ న్యాయం చేస్తానని, కష్టపడిన వారికి పదవులు ఇస్తానని మాట చెప్పినా ఆచరణలో మాత్రం బాబు ధోరణి అర్థంకావడం లేదని అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో తిరుపతి నుండి సూరా సుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్, బుల్లెట్‌రమణ, మబ్బుదేవనారాయణరెడ్డి, దంపూరి భాస్కర్‌యాదవ్, బి.శ్రీధర్‌వర్మ,కంకణాల రజినీకాంత్‌నాయుడు, చిత్తూరు నుండి ఇద్దరు నేతలు, శ్రీకాళహస్తి నుండి ఇద్దరు నేతలు, నగరి నుండి ఇద్దరు నేతలు, సత్యవేడు నుంచి ఇద్దరు నేతలు, పూతలపట్టునుండి ఇద్దరు నేతలు, గూడూరు,జిడినెల్లూరు నియోజకవర్గం నుండి కొందరు నేతలు పదవులు వస్తాయని ఆశిస్తున్నారు. అయితే వీరిలో ఎవరికి దక్కుతాయనేది మాత్రం ఉత్కంఠతే.

## కలెక్టరేట్ ఎదుట దివ్యాంగురాలు ఆత్మహత్యాయత్నం



చిత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త:
చిత్తూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖలో తనకు అర్హత వున్నప్ప టికీ ఉద్యోగం ఇవ్వకుండా వైద్యశాఖ అధికారులు వేధిస్తు న్నారని మనస్థాపం చెందిన ఓ దివ్యాంగురాలు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమా నికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న సమయంలో కిరోసిన్ క్యాను పట్టుకొని ఓ దివ్యాంగురాలైన మహిళ అక్కడికి వచ్చింది. అలా వచ్చిన మహిళ తన శరీరంపై కిరోసిన్ పోసుకోవడంతో పాటు కొంత కిరోసిన్‌ను తాగడంతో అక్కడే సొమ్మసిల్లిపడిపోయింది. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులను ఆమె నుండి కిరోసిన్ క్యాన్‌ను లాక్కొని ఆమెను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఆర్ పురం మండలం ఉప్పరపల్లి గ్రామంకు చెందిన మనెమ్మ శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళ. ఈమె ఎస్ఆర్ పురం మండలం ఉప్పరపల్లి గ్రామంకు చెందిన మహేష్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్ళి చేసుకుంది.

# నిరుపేదలకు అండగా ఎన్డీఏ సర్కార్

## - ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు

యాదమరి, జూన్ 1 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని సిఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు నిరుపేదలకు అండగా నిలుస్తోందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు అన్నారు. మండల పరిధిలోని 14 కండ్రిగ గ్రామంలో సోమవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ అవ్వా, తాతలకు పెన్షన్లు అందిస్తూ సిఎం నారా చంద్రబాబునాయుడు బాసటగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయలేని పనులను సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేసి చూపుతోందన్నారు. 14 కండ్రిగలో నిర్మాణంలో వున్న షాదీమహల్‌ను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి షాదీమహల్‌ను సకాలంలో పూర్తి చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు పార్థసారధి, ఎంపిడిఓ వీరేంద్ర, ఎపిఓ సంధ్యారాణి, ఎపిఎం ఈశ్వరీ, టిడిపి మండల అధ్యక్షుడు మొరార్జీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, పిఎసి ఛైర్‌పర్సన్ చిత్రా, నాయకులు హేమగిరి, రాజమాణిక్యం, మాధవనాయుడు, బుల్లెట్ సతీష్, మునీర్, సతీష్‌నాయుడు, మహబూబ్‌భాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



బోర్‌వెల్‌ను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

మాధవరంలో సోమవారం ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు ప్రభుత్వం మంజూరు చేసిన బోర్‌వెల్‌ను ప్రారంభించారు. బోర్ వెల్ నుండి ఉబికి వస్తున్న తాగునీటిని చూసిన స్థానికులు ఆనందం వ్యక్తం చేసి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పనలో ముందుంటుందని, సిఎం నారా

# అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా కొత్త ఫించన్లు

## - ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

చిత్తూరురూరల్, జూన్ 1 ప్రభాతవార్త:



అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లు మంజూరుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోందని, త్వరలో వారందరికీ మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. సోమవారం చిత్తూరు నగరపాలక పరిధిలోని 2వ వార్డు మురకంబట్టు, పిళ్లయార్ గుడి వద్ద నుంచి ఎన్టీఆర్ భరోసా ఫించన్లలను ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేసారు. అలాగే పలువురు వృద్దులు, వికలాంగులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి ఆర్థిక ఇబ్బందులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక ఆర్థిక ఇబ్బందులు వున్నా ప్రజలకు ఇచ్చిన హామ మేరకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు వివరించారు. అలాగే స్పౌంజ్ కేటగిరి కింద ప్రతినెల కొత్తవారికి పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, సహాయ కమీషనర్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మెన్ త్యాగరాజన్, రాజేష్‌కుమార్‌రెడ్డి, సురేంద్రకుమార్, కూటమి పార్టీల నాయకులు పచ్చయప్ప, ఉదయ్, వెంకటేష్, నాగరాజు, మురుగ, నవీన్, ప్రతిభ, గోపాలక్రిష్ణ, నిత్యానంద తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

రామకుప్పం, జూన్ 1 ప్రభాతవార్త

ఎనీ ్టఆర్ భరోసా సామాజికపెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దనే అందిస్తున్నట్లు తెదేపా నేతలు మునస్వామి, పత్ర నారాయణ, వెంకటరమణ, ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. సోమవారం 23 పంచాయతీల్లో అధికారులు, నేతలు లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో మన రాష్ట్రంలోనే అత్యధికంగా పెన్షన్ల నగదు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నేతలు కామరాజునాయక్, సీతాపతి, రామూర్తి, చిన్నికృష్ణ, చలపతి, గుర్రప్ప, వెంకటరామగౌడు, నందారెడ్డి, కృష్ణనాయక్, రఫీ, రవిరెడ్డి, విశ్వనాథ్, టివి రవి, విజయ్‌రెడ్డి, వెంకటాచలం, బాలకృష్ణ, బాలరాజు, సుబ్రి, అల్లిశీన, అవినాష్, ఆదిల్, సురేష్, పద్మమ్మ పాల్గొన్నారు.

# ఈదురుగాలులు..వర్షంతో పంట నష్టం

రామకుప్పం, జూన్ 1 ప్రభాతవార్త

మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో రైతుల పంటలకు నష్టం వాటిల్లింది. బీన్స్, టమోటా, పూలతోటలు, చిక్కుడు, బీర, కాకర తదితర పంటలు గాలి ధాటికి దెబ్బతిన్నాయి. చెల్దిగానిపల్లి వద్ద విద్యుత్ స్థ ంభం నేలకూలింది. ప్రధాన రహదారులు, పలుచోట్ల పొలాల వద్ద వృక్షాలు నేలవాలాయి. కొన్నిచోట్ల పశువుల షెడ్లు ఈదురుగాలుల ధాటికి దెబ్బతిన్నాయి.

# లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ

శాంతిపురం, జూన్ 1 ప్రభాతవార్త



మండలంలోని కర్లగట్ట పంచాయతీలో యూనిట్ ఇన్‌చార్జ్ గిరిధర్ అధ్వర్యంలో తెదేపా నేతలు, అధికారులు లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఈసందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ అర్హులకు తప్పక పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నేతలు చంద్ర, రుద్రప్ప, సంతోష్, చలపతి, మురుగేష్, రామస్వామి పాల్గొన్నారు.

# సింగిల్‌విండో ఛైర్మన్ జన్మదిన వేడుకలు

పెనుమూరు, జూన్ 1 ప్రభాతవార్త:




మండల జనసేన పార్టీ అధ్యక్షులు, సింగిల్‌విండో ఛైర్మన్ పామూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు సోమవారం సింగిల్‌విండో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పామూరు శ్రీనివాసులు నాయుడు కేక్ కట్ చేసి స్థానిక నాయకులకు పంచి పెట్టారు. అనంతరం శ్రీనివాసులు నాయుడు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ యుగంధర్, ఇతర మండల జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లకు ఆర్జిత సెలవులు ప్రకటన

## - రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్

చిత్తూరుహెల్త్, జూన్ 1 ప్రభాతవార్త:

ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు జిఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులకు హాజరు కానున్న ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఈ వేసవి సెలవులను ఉపాధ్యాయులు వినియోగించుకోలేకపోయారని ఆయన మండి పడ్డారు. విద్యా కార్యక్రమాలను అమలుకు ఆదేశాలిస్తున్న అధికారులు ఉపాధ్యాయులకు ఆర్జీత సెలువు మంజూరు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరం ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు ఉత్తర్వులు జారీ చేయకుంటే ఉపాద్యాయులు శిక్షణ కార్యక్రమంను బహిష్కరిస్తామని హెచ్చరించారు.

# గంగ జాతర ఆదాయం రూ.28,14,606 లక్షలు

పలమనేరు, జూన్ 1, ప్రభాతవార్త:



పలమనేరు గంగజాతర ఆదాయం ఆలయ ఇఓ రమణ, ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌నాయుడు వెల్లడిం చారు. సోమవారం స్థానిక గుడి ఆవరణలో గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల సమక్ష్యంలో తెలియజేశారు. ఏప్రిల్ 30న గంగచాటు, మే 14 న అమ్మవారి శిరస్సు ఊరేగింపు, 15న జలధి ఉత్సవంతో జాతర ముగిసింది. ఐతే ఆలయ ఇఓ అందుబాటులో లేక పోవడం వల్ల ఆదాయం లెక్కింపు ఆలస్యమైందని ఛైర్మన్ వివరించారు. పలమనేరులో జాతర ముగిసిన వెంటనే కుప్పంలోనూ. బేరుపల్లెలోనూ గంగజాతర ఉండడం, విజయవాడలో కొన్ని కేసుల కారణంగా హుండీ లెక్కింపులో జాప్యం జరిగిందన్నారు. మొత్తం ఆదాయం రూ.28,14,606 ఖర్చులు రూ.28,14,319గా చూపారు. ఇందులో గంగమ్మతోపులో దుకాణాల వేలం పాటల ద్వారా రూ.4.15 లక్షలు, హుండీ ద్వారా రూ.8.18 లక్షలు, అంగళ్ళు ద్వారా రూ.33.28 లక్షలు, చీరల ద్వారా రూ.57,300లు విరాళాల ద్వారా రూ.11.18,319 లు వంతున ఆదాయం లభించింది. ఇందులో ఖర్చులు రూ.26,14,319లుగా తేల్చారు. మొత్తం ఆదాయంలో ఖర్చులు పోనూ కేవలం రూ.319 మాత్రమే మిగిలిందంటే పలు అనుమానాలకు తావిస్తోంది.

# ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత పెరగాలి

## - కడ పి.డి. వికాస్ మర్మత్



కుప్పం, జూన్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో మరింత సానుకూలత పెరిగేలా అధికారులు పనిచేయాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి నలభై వినతులను ప్రజలు అందజేశారు. వాటిని సంబంధిత అధికారులకు కేటాయించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం అధికారులతో కడ పి.డి. మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజలనుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదు, వినతిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేదా జాప్యానికి తావివ్వరాదని హెచ్చరించారు. పిహెచ్‌సిల్లో పనితీరు మెరుగుపడాలని సూచించారు. జూలై మొ దటి వారంలో సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో పర్యటించే అవకాశం ఉందన్నారు. అప్పటిలోగా ప్రభుత్వ శాఖల పనితీరు మరింత మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. కడ ఎపిడి శ్రీనివాసులు రాజు, తహశీల్దార్ చిట్టిబాబు, డిఇలు దస్తగిరి, గురవారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే

## - క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ



కుప్పం, జూన్ 1 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధి సిఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతు ందని క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నాయనూరుపంచాయతీలో 30లక్షలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014–19 మధ్య గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేయించారన్నారు. అనంతరం వైకాపా పాలనలో రోడ్లను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మరలా రోడ్లనిర్మాణం టిడిపి పాలనలోనే జరుగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం సిఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రజలు ఈ విషయాలను గుర్తుంచుకుని ఈసారి కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీ వచ్చేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కనీసవేతనాలమండలి సభ్యుడు శరవణ, మండల ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, మాజీ ఎంపిటిసి మురుగేష్,మాజీ వైస్ సర్పంచ్ తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హామీల అమలు ఘనత సిఎం చంద్రబాబుదే

## - కడ సభ్యుడు రాజ్‌కుమార్

కుప్పం, జూన్ 1 ప్రభాతవార్త



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కడ పిఎసి సభ్యుడు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఆయన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృధ్ధులు, వితంతువులకు ఒకేసారి పెన్షన్ నగదు 4వేలకు పెంచడం జరిగిందన్నారు. దివ్యాంగులకు 6వేలు, కిడీ్న బాధితులకు 10వేలు, 15వేల వంతున అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతినెలా1వతేది లేదా అంతకంటే ముందే ప్రజల ఇళ్ల తలుపు తట్టి పెన్షన్లను అందించేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగిస్తామన్నారు. కార్యక్రమంలో నేతలు వినయ్, సురేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారంకు నూతన బోరు



కుప్పం, జూన్ 1 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధి 11వ క్లస్టర్‌లో మంచినీటి సమస్య పరిష్కారంకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చర్యలు చేపట్టినట్లు క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్ తెలిపారు. సోమవారం నూతన బోరు డ్రిల్లింగ్ పనులను ఆయన పూజ చేసి ప్రారంభించారు.క్లస్టర్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారంకు తక్షణం చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు సోమశేఖర్, బాబు, ప్రకాష్, గనిఉల్లా, అల్లాబకష్, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని రీతిలో పెన్షన్లు

## -టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్



కుప్పం, జూన్ 1 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు పెన్షన్లను అందిస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వసనాడు గ్రామంలో ఆయన పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 4వేల రూపాయలను వృద్ధులు, వితంతువులకు అందిస్తున్నారన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పెన్షన్ల నగదు తలుపుతట్టి అందించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం సిఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ప్రజలు కూడా సిఎం చంద్రబాబును మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు సుబ్బు, చరణ్, షణ్ముగం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

# యువతి ఆత్మహత్య కేసులో నిందితుడు అరెస్ట్

తవణంపల్లె, జూన్ 1 ప్రభాతవార్త:



ప్రేమ విఫలమై యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో నిందితుడు జి.విక్కి (26)ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు స్తానిక ఎస్సై జి.రమేష్‌బాబు తెలి పారు. మండలంలోని అరగొండ గ్రామపంచాయతీ చారాల దళిత వాడకుచెందిన రమేష్ చిన్న కుమా ర్తె కె.కావ్య(24) అనే యువతి అదే గ్రామానికి చెందిన జి.విక్కి అనే యువకుడు పరస్పరం ప్రేమించుకుంటున్నారు. అయితే తన ప్రేమను ఆ యువకుడు తిరస్కరించి పెళ్ళి చేసుకునేందుకు నిరాకరించడంతో మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది కావ్య ఈనెల 30 ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈఘటనపై మృతురాలి బంధువులు నిందితుడు విక్కిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిరా ్యదు చేశారు. ఈమేరకు కావ్య మృతికి కారకుడైన విక్కిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

పులిచెర్ల, జూన్ 1 ప్రభాతవార్త



పులిచెర్ల మండలం ఏల్లంకివారిపల్లె గ్రామ పంచాయతీలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో, సచివాలయ కార్యదర్శి దినేష్ కుమార్ పెన్షన్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పథకాలు పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపి నాయుడు, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ప్రభుత్వం అందిస్తున్న సేవలపై హర్షం వ్యక్తం చేశారు.

# కలెక్టర్, ఆర్‌డిఓ సహకారంతో భూ సమస్యల పరిష్కారం

పూతలపట్టు, జూన్ 1, ప్రభాతవార్త



మండల పరిధిలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డేకి వచ్చిన అర్జీలలో భూ సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తాసిల్దార్ రమేష్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం గ్రీవెన్స్ డేకి వచ్చిన అర్జీలలో ఒకరి మరొకరు ఆక్రమించుకోవడం ప్రభుత్వ భూములలో దారులు లేకుండా కబ్జా చేయడం బాధితులకు తెలియకుండానే గతంలో రికార్డులలో వేరే వాళ్ల పేరు మార్చడం వంటి తీవ్రమైన సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. వీటిన్నిటిని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం మార్గం చూపుతామన్నారు. వివిధ గ్రామాల ప్రజలు నుండి వచ్చిన అర్జీదారుల వినతులను స్వీకరించి సంబంధింత వీఆర్వోలు సర్వేలకు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.

# 108 సిబ్బంది చాకచక్యంతో గర్భిణీకి సురక్షిత ప్రసవం

పూతలపట్టు, జూన్ 1, ప్రభాతవార్త



ఐరాల మండలం అగ్రహారం పల్లె (హ్యాబిటేషన్)లో గర్భిణీ మహిళకు ఆకస్మికంగా ప్రసవ వేదనలు రావడంతో పూతలపట్టు 108 అత్యవసర వైద్య సేవల సిబ్బంది వేగంగా స్పందించి తల్లి, శిశువు ప్రాణాలను కాపాడారు. సమాచారం అందుకున్న వెంటనే పూతలపట్టు 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకుంది. గర్భిణీ పి.శ్యామల పరిస్థితిని పరిశీలించిన ఈఎంటి శశిరేఖ వైద్యుల సూచనల మేరకు ఇంటి వద్దనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. అనంతరం తల్లి, నవజాత శిశువుకు ప్రాథమిక వైద్య సేవలు అందించి ఇద్దరినీ సురక్షితంగా ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. 108 సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి అత్యవసర పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొనడంతో స్థానికులు అభినందనలు తెలిపారు. గ్రామస్తులు ఈఎంటి శశిరేఖతో పాటు 108 సిబ్బంది సేవలను ప్రశంసించారు. అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో ప్రజలు ఎటువంటి ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు.

# ఒకరి అరెస్టుతో వీడిన పాత కేసుల మిస్టరీ ..

చిత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త



పాలసముద్రం మండలంలోని బలిజ కండిగకు స్థానిక ఎస్సై తన సిబ్బందితో కలసి జీపులో వెళుతుండగా బలజ కండిగ కు సమీపానగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఎవరో ఒక గుర్తుతెలియని పోలీసు వాహానాన్ని చూసి పరిగెత్తగా ఎస్సై వారి సిబ్బంది వెంబడించి పట్టుకొని విచారించగా తమిళనాడురాష్ట్రం జనక రాజ కుప్పం గ్రామానికి చెందిన గోవిందరాజ్ (30) లుగా గుర్తించారు. గతంలో బలజ కండ్రిగ, వెదురుకుప్పం మండలం పచ్చికపల్లం లో జరిగిన దొంగతనాలు తానే చేసినట్టు స్వయంగా ఒప్పుకున్నాడని స్థానిక ఎస్సై తెలిపారు. ముద్దాయి వద్ద నుంచి రెండు గ్రాముల బంగారం ఉంగరం , రెండు గ్రాముల బంగారు తాళిబొట్టు, 115 గ్రాములు వెండి పట్టీలు స్వాధీనపరుచుకొని రిమాండ్ కు తరలించామని స్థానిక ఎస్సై తెలిపారు. ఈ ఆపరేషన్ లో స్థానిక ఎస్సై రాజశేఖర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతంకు కృషి చేయాలి

రామకుప్పం, జూన్ 1 ప్రభాతవార్త



మండలంలో ప్రభుత ్వ పాఠశాలల బలోపేతంకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఇఒ నారాయణ, ఎస్ఎంసి ఛైర్మన్ కృష్ణారెడ్డి కోరారు. సోమవారం మండలంలోని విజలాపురంలో ఇంటింటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య, తల్లికివందనం పథకం అమలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, మౌలిక వసతులు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ననియాల తాండాలో జంట ఏనుగుల హల్‌చల్

రామకుప ్పం, జూన్ 1 ప్రభాతవార్త



మండలంలోని ననియాల తాండాలో జంట ఏనుగులు హల్‌చల్ చేశాయి. ఆదివారం రాత్రి గ్రామ సమీపంలోని మామిడి తోటలో చెట్ల కొమ్మలు విరిచి కాయలు నేలరాలా ్చయి. ఏనుగులను అటవీ సిబ్బంది తమిళనాడు అటవీ ప్రాంతంలో మళ్లించే యత్నం చేస్తున్నారు. చీకటిపడితే ఏనుగులు పంటలపై వస్తున్నాయి. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ఏనుగుల దాడుల నిరోధంకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయండి



తిరుపతి కలెక్టరేట్, జూన్ 1 ప్రభాతవార్త:

డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ వంశీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలను ఖండిస్తూ, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి సూచనలతో, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ , తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ భూమన అభినయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. యువతకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు దినేష్ రాయల్ సత్తి వేడు వినోద్ కాలాస్త్రి సురేష్ నగిరి యువరాజ్ నగర అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

## జేఈఈలో అడ్వాన్స్‌డ్ లో బి.వి.కే విద్యార్థులు విజయఢంకా



తిరుపతి విద్య జూన్ 1 ప్రభాత వార్త నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సోమవారం విడుదల చేసిన ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాల్లో తిరుపతికి చెందిన అమరావతి ఐఐటీ జేఈఈ అకాడమీ (బి.వి.కె గ్రూప్ - బి.వి.కె జూనియర్ కాలేజీ) విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సంస్థకు ఘనత తీసుకువచ్చారు.అకాడమీ విద్యార్థుల్లో ఎ. సుధాకర్ ఆల్ ఇండియా ర్యాంక్ 468 సాధించి అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించగా, టి. మనోజ్ (ఏ ఐ ఆర్) 621, ఎ. జశ్వంత్ రెడ్డి (ఏ ఐ ఆర్) 1260, యం. జీవన్ జశ్వంత్ (ఏ ఐ ఆర్) 1759, డి. రోహి సమురాయ్ (ఏ ఐ ఆర్) 1783, వి. ఈశ్వర్ (ఏ ఐ ఆర్) 2079, ఆర్. జాగృతి దుర్గ (ఏ ఐ ఆర్) 2762, జె. సాయిరామ్ (ఏ ఐ ఆర్) 2914, పి. వెంకట అవినాష్ రెడ్డి (ఏ ఐ ఆర్) 3005 ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు.అదేవిధంగా బి. హరిత (ఏ ఐ ఆర్) 3409, బి. వెంకట సాయి స్నేహ (ఏ ఐ ఆర్) 3455, డి. రాహుల్ తేజ (ఏ ఐ ఆర్) 3455, సి. బేబి సేహ్నితా (ఏ ఐ ఆర్) 3517, డి. దినేష్ (ఏ ఐ ఆర్) 3599, ఎ. గాంధి నిట్టా (ఏ ఐ ఆర్) 4110, బి. మేఘన (ఏ ఐ ఆర్) 4175, కె. మనోహర్ (ఏ ఐ ఆర్) 4890, ఆర్. జస్సీ (ఏ ఐ ఆర్) 5228, ఐ. లోహిత్ సాయి (ఏ ఐ ఆర్) 5423, జి. జీవన్ (ఏ ఐ ఆర్) 5593, కె. దేవి ప్రణీత్ వర్మ (ఏ ఐ ఆర్) 6070, యం. ఉమా శంకర్ (ఏ ఐ ఆర్) 7191, టి. బషితా యాదవ్ (ఏ ఐ ఆర్) 7572, యం. రాజేష్ (ఏ ఐ ఆర్) 9848 ర్యాంకులు సాధించారు.ఇంత ఉన్నత స్థానం సాధించడం ఎంతో ముదావహం అని, ఈ విజయాలుసాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మన్ బి. వి. కృష్ణారెడ్డి , వైస్ చైర్మన్ పార్థీవ్ రెడ్డి విలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

తిరుపతి విద్య జూన్ 1 ప్రభాత వార్త




ప్రతిష్టాత్మక జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాల్లో శ్రీచైతన్య తిరుపతి జోన్ విద్యార్థులు జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ కేటగిరీలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారు.విద్యార్థుల్లో టీవీఎస్ శర్మ ఆల్ ఇండియా ఓపెన్ ఈడబ్ల్యూఎస్ విభాగంలో 20వ ర్యాంకు సాధించగా, ఎస్సీ విభాగంలో పి.వి. లోహిత్ కుమార్ 74వ ర్యాంకు, కె. తేజశ్రీ 239వ ర్యాంకు, కే.జే. ఫణి కుమార్ 316వ ర్యాంకు, వి. శర్వాణి 711వ ర్యాంకు, టి. రిషిక 875వ ర్యాంకు, ఎం. పునీత్ కుమార్ 926వ ర్యాంకు, షేక్ వజహద్ 1186వ ర్యాంకు, సి. గోపిక 1727వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటారు.అదేవిధంగా, కోచింగ్ పొందిన విద్యార్థుల్లో 24 మంది 10,000 లోపు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించగా, అన్ని విభాగాలు కలిపి మొత్తం 51 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశం పొందగలిగే ర్యాంకులను కైవసం చేసుకున్నారు.ఈ అద్భుత విజయాలకు సంస్థలోని అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, పటిష్ట విద్యా ప్రణాళికలు, సమగ్ర ఐఐటీ స్టడీ మెటీరియల్స్ ప్రధాన కారణమని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సంస్థ డైరెక్టర్లు సుష్మశ్రీ, నాగేంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం బి.వి. ప్రసాద్, డీన్లు కె.ఎల్.జి. ప్రసాద్, రామమోహన రావు, మురళీరావు, శ్రీనివాసులు మరియు ప్రిన్సిపాల్స్ పాల్గొని ర్యాంకర్లను అభినందించారు

## జేఈఈ అడ్వాన్స్‌లో శ్రీధర్స్ అకాడమీ ప్రతిభ



తిరుపతి విద్య, జూన్ 1 ప్రభాతవార్త

తిరుపతిలోని ఏ.ఐ.ఆర్ బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్-2026 ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చి సంస్థకు పేరు ప్రతిష్ఠలు తీసుకొచ్చారని ఆ సంస్థ చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలిపారు. జాతీయ స్థాయిలో విద్యార్థులు సాధించిన ర్యాంకులు అకాడమీ విద్యా ప్రమాణాలను మరోసారి చాటిచెప్పాయని ఆయన పేర్కొన్నారు.అకాడమీ విద్యార్థుల్లో ఎం. మాధవసాయి ఆల్ ఇండియా 83వ ర్యాంకు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే ఎ. నిత్య శ్రీ కళ్యాణి 5609వ ర్యాంకు, పీ. జద్సన్ 6779వ ర్యాంకు, కే. హర్ష 7214వ ర్యాంకు సాధించి అకాడమీకి గర్వకారణంగా నిలిచారు. వీరితో పాటు 10 వేల లోపు నలుగురు విద్యార్థులు, 15 వేల లోపు 14 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి ప్రతిష్ఠాత్మక భారతీయ సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు అర్హత పొందారు.ఈ సందర్భంగా మద్దినేని శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణతో కూడిన కృషి, తల్లిదండ్రుల నిరంతర సహకారం, అధ్యాపకుల అంకితభావంతో కూడిన మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ, ప్రణాళికాబద్ధమైన బోధన అందించడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు.జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజయాలు సాధించడం సాధారణ విషయం కాదని, విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. విద్యార్థుల విజయాలతో అకాడమీ ప్రాంగణంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

## ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

పుత్తూరు రూరల్, జూన్ 1 ప్రభాతవార్త: పేదల ముఖాల్లో చిరు నవ్వులు నింపుతున్న ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల అని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పుత్తూరు మున్సిపల్ 24వ వార్డు లక్ష్మినగర్ కాలనీలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో 62,34 లక్షల మంది పెన్షన్‌లబ్ధిదారులకు రూ.2,729 కోట్లతో పెన్షన్ల పంపిణీ చేపట్టడం అభినందనీయమన్నారు. ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచి ప్రతి నెల ఇంటింటికి అందించడం ద్వారా పేదలకు పెద్ద ఊరటనిచ్చిందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. కొత్తగా వేలాది మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయడం ప్రభుత్వం పేదల సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో పుత్తూరు మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, జిల్లా బీసీసెల్ కార్యదర్శి లక్ష్మిపతి, పుత్తూరు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అడుసుమల్లి, నవీన్, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 6 నుండి వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుమల, జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:



టిటిడి అనుబంధంగా ఉన్న కార్వేటినగరంలో రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించ నున్నారు. ఈ బ్రహ్మోత్సవాల గోడపత్రికలు, బుక్‌లెట్‌ను సోమ వారం ఉదయం టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర టిటిడి పరిపా లనా భవనంలో ఆవిష్కరించారు. ఆలయంలో ఈ ఉత్సవాలకు ముందుగా నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, జూన్ 5న అంకురార్పణం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.జూన్ 6న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి అన్ని విభాగాల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఈఓ రవిచంద్ర తెలిపారు.

## ఘంటసాల గానం అజరామరం

తిరుపతి, జూన్ 1ప్రభాతవార్త:




తన గానామృతంతో తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఘంటసాలను స్మరించుకోవడం ప్రతి తెలుగువారి బాధ్యత అని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి గుర్తు చేశారు. అభిమాన గాయకున్ని స్మరించుకుంటూ ఘంటసాల అభిమానులు ప్రతి నెల ఒకటవ తారీఖున ఆయన విగ్రహానికి తిరుపతిలో మంచినీటితో శుద్ధి చేసి పుష్పాంజలి అర్పించారు. ప్రతి నెల ఒకటో తారీఖున మంచినీటితో శుద్ధిచేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం పరిపాటి. ఘంటసాల అభిమాని వెంకట్రావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, సభ్యులుతొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, చిత్రపు హనుమంతరావు, ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, , పోలే జనార్దన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, గోవిందు, పురోహితుడు సురేష్ స్వామి, తులసి రామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తిరుపతిరూరల్ మండల సర్వసభ్య సమావేశం

**-అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి**

**-మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి**

తిరుపతిరూరల్, జూన్ 1 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరగనున్నదని, ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొని, సమస్యలు నివృతి చేయాలని మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరగనున్నది. గత సమావేశంలో సభ్యులు విన్నవించిన సమస్యల పరిష్కారం ఎంతవరకు జరిగిందో అధికారులు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని అధ్యక్షులు సూచించారు. ప్రత్యేకంగా తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి వంటి అంశాలపై అధికారుల పనితీరును సమీక్షించనున్నారు. సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా వెంటనే పరిష్కరంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. తిరుపతిరూరల్ మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొని, బాధ్యతయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానుకూలంగా స్పందించాలని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

## ఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమానికి 57 వినతులు



తిరుపతి, జూన్ 1ప్రభాతవార్త:

ఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించిన డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి 57 వినతులు అందాయి. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండిని శివశంకర్ లోతేటి నిర్వహించారు. వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

## అగరాల భాస్కర్ రెడ్డి హఠాన్మరణం

**గుండెపోటుకు గురై కుప్పకూలి తుదిశ్వాస**

**అశ్రునయనాల నడుమ అంతిమయాత్ర**

చంద్రగిరి, జూన్ 1 ప్రభాతవార్త:



అగరాల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అగరాల భాస్కర్ రెడ్డి (47) హఠాన్మరణంతో మండల ప్రజలు హతాశులయ్యారు. రామలక్ష్మణులుగా కలసి మెలసి వుండే అగరాల బ్రదర్స్ గత కొన్నేళ్ళ క్రితం చంద్రగిరి, కొత్తపేటలో ఒకే రీతిన ఇద్దరూ ప్రక్కప్రక్కనే ఇల్లు నిర్మించుకుని నివశిస్తున్నారు. ఆదివారం రాత్రి కొంత అస్వస్థతకు గురై నిద్రలేమితో ఇబ్బంది పడుతూ ఓ వైద్యుడి సలహాతో మందులు వేసుకున్నాడు. సోమవారం ఉదయం ఇంట్లో కుప్పకూలిపోయిన భాస్కర్ రెడ్డిని తన అన్న అగరాల దేవారెడ్డి, కుటుంబ సభ్యులు 108లో తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. అక్కడ భాస్కర్‌రెడ్డిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. దీంతో నిర్ఘాంతపోయిన దేవారెడ్డి, కుటుంబ సభ్యులు మాటలురాక బోరున విలపించారు. అక్కడి నుండి మార్చురీ వ్యాన్‌లో మొదట ప్రజల సందర్శనార్థం చంద్రగిరి ఇంటి వద్దకు తీసుకువచ్చి కొంత సమయంలోనే అగరాలలోని తన ఇంటికి తరలించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామస్థుల ఆర్తనాదాలతో ఈ ప్రాంతం మారుమ్రోగింది. మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి రఘునాథరెడ్డి దంపతులు, చెవిరెడ్డి జ్ఞానేష్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. తనకు అత్యంత సన్నిహితంగా మెలిగే అగరాల భాస్కర్ రెడ్డి రాకతో గ్రామంలో ప్రజలు బావోద్వేగానికి గరై కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలో భౌతిక కాయాన్ని చూసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చలించి ఉద్వేగానికి లోనయ్యారు. భాస్కర్ రెడ్డి భౌతికకాయంపై చెవిరెడ్డి తనయులు వైసిపి జెండాను కప్పి నివాళులర్పించారు. సాయంత్రం పోటెత్తిన జనసందోహం అశ్రునయనాల నడుమ అంతిమయాత్ర నిర్వహించి, తుది వీడ్కోలు పలికారు.

## బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యం

తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని, ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలకు అధికారులకు జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలిచ్చారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యమని వెల్లడించారు.సోమవారం పోలీస్ పిజిఆర్ఎస్‌కు 63వినతులు అందాయి. జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి వినతులను స్వీకరించి, వారి సమస్యలను అధికారులు పరిశీలించారు. ఫిర్యాదుదారులకు సమస్యల పరిష్కార ప్రక్రియను వివరించి, వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవిమనోహరచారి ,శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## జనసేన ఆధ్వర్యంలో సామాజిక పెన్షన్లు పంపిణీ

తిరుపతిరూరల్, జూన్ 1 ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులందరికి సామాజిక పెన్షన్స్ అందజేస్తున్నట్లు జనసేన నేత దేవర మనోహర్ తెలిపారు. సోమవారం తిరుపతిరూరల్ మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని హరిజనవాడ, పాత చెర్లోపల్లి, కొత్త చెర్లోపల్లి ప్రాంతాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్స్ అందజేశారు. అర్హులైనవారికి ప్రతినెల నేరుగా లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని దేవర మనోహర్ తెలిపారు. పెన్షన్స్ పంఫిణిలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను శ్రద్దగా విన్న నాయకులు, ఆ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. చెర్లోపల్లి జనసేన అధ్యక్షుడు గుత్తా కోటేశ్వరనాయుడు మాట్లాడుతూ సామాజిక పెన్షన్స్ సమాజంలో బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమైన సంక్షేమ పథకమని తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వృద్దులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించే పథకమని తెలిపారు. జనసేన తిరుపతిరూరల్ అధ్యక్షుడు పగడాల యువరాజ్, వాక మురళి, మురళి నాయుడు, ప్రసాద్, భాస్కర్, డాక్టర్ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థకు 28వినతులు...

**ఇంచార్జి కమిషనర్ శారదా దేవి...**

తిరుపతి కార్పొరేషన్, జూన్ 1 ప్రభాతవార్త:



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమ వారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాల యంకు నేరుగా వచ్చి 18 మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా పిఎస్ 4 వెనుక వీధిలో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, కొంకచెన్నయ్య గుంట లో నీటి కనెక్షన్లు ఇచ్చి, రోడ్లు వేయాలని, గోదా దేవి 80 అడుగుల మార్గంలో 9సెంట్లు పార్క్ స్థలాన్ని ఆక్రమిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, రైతు బజార్ వద్ద ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్న అనధికారిక షాపులు తొలగించాలని, కొరమేను గుంటలో మట్టి రోడ్డు గుంతలమయం అయినది బాగుచేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, చిన్న బజార్ వీధిలో పడిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్టు తొలగించాలని, పోస్టల్ కాలనీ లో ప్రజల అవసరార్థం బోర్ వేయించాలని, రెడ్డి అండ్ రెడ్డి కాలనిలో భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

## మలేరియా రహిత భారత్ లక్ష్యం.!

**ఆర్‌హెచ్‌టిసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ**

చంద్రగిరి, జూన్ 1 ప్రభాతవార్త:



2030 నాటికి భారత దేశాన్ని మలేరియా రహిత భారత్‌గా తీర్చి దిద్దడమే లక్ష్యమని రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ (ఆర్‌హెచ్‌టిసి) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ అన్నారు. 2026 జూన్ "యాంటీ మలేరియా మాసం"ను పురస్కరించుకుని సోమవారం తొండవాడ పంచాయతీలో మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్య పరిచారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభానికి ముందు మలేరియా వ్యాప్తి చెందే జూన్ నెలను యాంటీ మలేరియా మాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ర్యాలీలు, జానపద ప్రదర్శనలు, పాఠశాల కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శివయ్య, ఎంపిహెచ్ఈఓ శివరాజు, సూపర్‌వైజర్ వాసుదేవయ్య, ఏఎన్ఎంలు గుర్రమ్మ, లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ భర్తపై మూకుమ్మడి దాడి

రామచంద్రాపురం, జూన్ 1 ప్రభాతవార్త:

అనుప్పల్లి రేషన్ డీలర్ సుమలత భర్త పాటూరు నాదమునిపై సోమవారం ఉదయం మూకుమ్మడి దాడి జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. చంద్రగిరి సమీపంలో ఇందిరమ్మ కాలనీ నుండి రేషన్ ఇవ్వడానికి వెయ్యింగ్ మిషన్ తీసుకుని అనుప్పల్లికి వస్తుండగా బొప్పరాజుపల్లి-నూతుగుంట పల్లి మార్గ మధ్యలో కొంత మంది యువకులు దారికాచి దాడికి పాల్పడ్డారు. నాదముని ద్విచక్ర వాహనాన్ని ఆపి సమీప అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్ళి దాడిచేశారు. దాడి సమయంలో నాదముని కేకలు వేయడంతో సమీపంలోని జగనన్న కాలనీకి చెందిన కొంత మంది అక్కడికి చేరుకోవడంతో దుండగులు పారిపోయారు. స్థానికులు హుటాహుటిన నాదమునిని ఓ ప్రైవేటు వాహనంలో తిరుపతి రుయాకు తరలించారు. ఎస్ఐ భక్తవత్సలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అవ్వాతాతలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ పెన్షన్లు

**ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు**

రామచంద్రాపురం, జూన్ 1 ప్రభాతవార్త:



అవ్వాతాతలకు ఆర్థిక భరోసా కల్పించాడానికి ప్రభుత్వం ప్రతినెలా 1వ తారీఖున ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు తెలిపారు. సోమవారం కమ్మపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పటికీ క్రమం తప్పకుండా పెన్షన్లను లబ్దిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల నుండి నూతన పెన్షన్ల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ తేజోవతి, మాజీ ఎంపిటిసి సురేష్ నాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాదచారుడుపై దూసుకెళ్లిన మినీ బస్

తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త:

తిరుపతినగరంలో సోమవారం ఓ మినీబస్సు పాదచారుడిపైకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో పాదచారుడు వేణుగోపాల్ రెడ్డి (82) తలపై బస్సు వెనుక చక్రం ఎక్కిదిగడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. టీఎంసీ కళ్యాణమండపం సర్కిల్ వద్ద సోమవారం తెల్లవారుజామున ఈ సంఘటన జరిగింది. వేణుగోపాల్ రెడ్డి కుమారుడు శివ నారాయణ ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశాడు.ఓ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ ముని శంకర్ నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించి. కేసు నమోదుచేసి ఈస్ట్ ఎస్సై ప్రసాద్ విచారణ చేస్తున్నారు.

## పీజీఆర్ఎస్‌కు విశేష స్పందన

కేవీబీపురం, జూన్ 1 ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ మీటింగ్‌హాలులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు అర్జీదారుల నుంచి మంచి స్పందనలభించింది. కేవీబీ పురం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. రెవెన్యూ సమస్యలపై, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, సర్వేయర్లు సర్వే చేయడంపై 11 వినతిపత్రాలు అందినట్లు తెలిపారు. వీటిలో 8 పరిష్కారం జరిగినట్లు తహసీల్దార్ తనుజ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాలతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, ఏఎస్‌వో

# ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- పరిరక్షణ కమిటీ సభ్యులు**



బాలాయపల్లి, జూన్ 1 ప్రభాతవార్త: వెంకటగిరి పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన స్థలాలను ల్యాండ్ మాఫియా ఫేక్ రికార్డు తయారుచేసి కబ్జా చేస్తున్నారని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ వారు తాసిల్దార్ పి శిరీష వినతిపత్రం అందజేశారు. ఒక ముఠా సమితి స్థలాలను కాజేయడానికి ప్రయత్నిస్తే మరొక ముఠా జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ ని ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేయించుకున్నారని, వీరే త్రిభువని సెంటర్లోని అమ్మవారిపేట సర్వే నంబర్ 227/10లోని 48 సెంట్ల భూమిని కూడా కబ్జా చేసి అమ్మకాలు మొదలుపెట్టారని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రైవేటు వ్యక్తుల పేర్లు తొలగించి ఆన్లైన్లో జిల్లా పరిషత్ హై స్కూల్ని పట్టాదారుగా, అనుభవదారుగా నమోదు చేయాలని తహసిల్దార్ని కోరారు. అనంతరం కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ పెరియవరం సర్వేనెంబర్ 1613లో వున్న 5 ఎకరాల 29 సెంట్లు జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ స్థలానికి తప్పుడు పత్రాలతో తమ సొంతం చేసుకునేందుకు ఆన్లైన్లో 5 మంది పేర్లను నమోదు చేయించుకున్నారని అన్నారు. ఈ స్థలంపై వీరు రెండుసార్లు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా వీరు సమర్పించిన పత్రాలు నకిలీవని తేలడంతో రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టి వేసిందని అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కలెక్టర్ ఈ స్థలం జిల్లా పరిషత్ హైస్కూల్కి చెందినదని ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారు. ఈ పత్రాలను దాచిపెట్టి తిరిగి నకిలీ పత్రాలతో హైకోర్టులో మరొక పిటిషన్ దాఖలు చేశారని మొత్తం రికార్డుని పరిశీలించి రెవెన్యూ అధికారులు హైకోర్టుకు సమర్పించాలన్నారు. అలాగే సమితి స్థలాలను కూడా తప్పుడు పత్రాలతో కోర్టుకెళ్లిన ముఠా నకిలీ పట్టాలు తయారుచేసి రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకొని రిజిస్ట్రేషన్లు జరగకుండా చూడాలన్నారు. తప్పుడు పత్రాలు ఇస్తున్న అధికారులపై, తయారు చేయించుకుంటున్న మాఫియాపై క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జోక్యం చేసుకుని సిఐడి, విజిలెన్స్ విచారణలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యులు అల్లంరాజా, జి.కృష్ణారెడ్డి,వివి రమణయ్య, సిహెచ్ చినఓబయ్య లు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి



పెళ్లకూరు, జూన్ 1 ప్రభాతవార్త: నాయుడుపేట -పూతలపట్టు జాతీయ రహదారిపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు ప్రయాణికులు భయం గుప్పెట్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. ఈ రహదారి విస్తీర్ణం సుమారు 190 కిలోమీటర్లు ఉన్నప్పటికీ పెళ్లకూరు మండలంలో ఉన్న నెలబల్లిరోడ్డు నుంచి నాయుడుపేట వరకు (సుమారు 17 కిలోమీటర్లు) ఉన్న రహదారిపై ప్రయాణం అంటేనే ప్రజలు భయపడి పోతున్నారు. వరుస ప్రమాదాలకు నిలయంగా ఈ రహదారులు ఉండడంతో ఈ రహదారిపై ప్రయాణించాలంటేనే వాహనదారులు ప్రజలు ఎప్పుడు.... ఎలా... ఎటువైపు నుండి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళనలో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాదాలకు అతివేగం, రాంగ్ రూట్ ప్రయాణం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యపానం సేవించి వాహనాలు నడపడం, రకరకాల కారణాలు ఉన్నాయి. ఈ క్రమంలో మండల పరిధిలోని చవట కండ్రిగ గ్రామ సమీపాన 71వ జాతీయ రహదారిపై పల్సర్ బైకు జూపిటర్ స్కూటీ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాద సంఘటనలో ఓ యువకుడు ప్రమాద స్థలంలోనే ప్రాణాలు విడవగా మరో యువకుడు, మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం నాడు ఉదయం చోటు చేసుకుంది. కోట మండలం గూడలి గ్రామానికి చెందిన గుంటక వెంకటేష్, భార్య గౌరమ్మ ఇద్దరూ వారి స్వగ్రామం నుండి తిరుపతికి వెళుతుండగా చవటకండ్రిగ గ్రామ సమీపానికి రాగానే తొట్టంబేడు మండలం, లింగమ నాయుడుపల్లి గ్రామానికి చెందిన హరి పల్సర్ బైక్లో రాంగ్ రూట్లో ప్రయాణించి ఎదురుగా వస్తున్న జూపిటర్ స్కూటీను బలంగా ఢీకొట్టడంతో గుంటక వెంకటేష్ (45) అక్కడికక్కడే ఘటన స్థలంలోనే మృతి చెందాడు. స్కూటీలో వెనుక ఉన్న భార్య గౌరమ్మకు పల్సర్ బైక్తో ఢీ కొట్టిన హరికు తీవ్ర గాయాలవడంతో హైవే మొబైల్ అంబులెన్స్ ద్వారా శ్రీకాళహస్తిలోని ఎంజిఎం ప్రైవేట్ హాస్పటల్కు తరలించడం జరిగింది. మృతి చెందిన వెంకటేష్ మృతదేహాన్ని నాయుడుపేట పిహెచ్సికు తరలించారు. ఈ ప్రమాద సంఘటనపై పెళ్లకూరు ఎస్ఐ ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పేదల సంక్షేమ కూటమి ప్రభుత్వ లక్ష్యం



బాలాయపల్లి, జూన్ 1 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. మండలంలోని అలిమిలి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఎంపీడీవో నారాయణ, మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు పంపిణీ చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో నాలుగు వేల రూపాయల పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది అని తెలిపారు. పేదల సంతోషంగా ఉండాలని ప్రతి నెల ఒకటో తేదీ ఇళ్ల వద్దకు తీసుకువచ్చి పెన్షన్లు ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమ పథకాలను యధావిధిగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలిమిలి పంచాయతీ భవనం పునః ప్రారంభం



బాలాయపల్లి, జూన్ 1 ప్రభాతవార్త: మండలంలోని అలిమిలి గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంపీడీవో నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు పునః ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ భవనం గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీడీవో నారాయణ తెలిపారు. గతంలో పంచాయతీ భవనం నిరుపయోగంగా ఉండిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోంది అని చెప్పారు. ప్రజల వద్దకే పరిపాలన సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు చంద్రశేఖర్, గోపిరెడ్డి,షయ్యు యాదవ్, పి. శ్రీనివాసులు రెడ్డి, పి. రఘురెడ్డి, రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పెన్షన్లు



సూళ్లూరుపేట, జూన్ 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతుందని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024వ సంవత్సరం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా నాలుగు వేల రూపాయల పెన్షన్ను లబ్ధిదారులకు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన చెప్పారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెన్షన్ కార్యక్రమానికి ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతినెల ఒకటో తేదీని పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే అరుహులైన వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, కొండలరావు, నెల్లూరు తేజ, అలీ భాయ్, జోగేశ్వరరావు, సెట్ రాజా, కొమరంజేరి శ్రీధర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కారూరు ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం

తడ,జూన్ 1 ప్రభాతవార్త: బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని కారూరు ప్రాథమిక పాఠశాలను జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ కెవిఎన్ కుమార్ పునః ప్రారంభించారు. గత నాలుగు సంవత్సరాలగా వైసిపి గవర్నమెంట్ నుండి కారూరు పాఠశాలను మూసివేశారు. మండల విద్యాశాఖ అధికారులు వేములు మల్లికార్జున రావు స్థానిక నాయకులు నీలకంఠం, జీవాను సంప్రదించి పాఠశాలను పున ప్రారంభించాలని సహాయ సహకారాలు అందించాలని కోరారు. వారి అభ్యర్థన మేరకు గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరగా విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు వచ్చి జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ సమక్షంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు స్థానిక నేతలు స్వామినాథన్, రాజన్, ధర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నంది సేవ



శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించే 'నంది సేవను' సోమవారం రాత్రి ఓ భక్తురాలు సొమ్ములు చెల్లించి సేవలను నిర్వహించారు. దిగువ సన్నిధివీధికి చెందిన భాగ్యమ్మ తనభర్త సిద్దయ్య పేర నంది సేవకు సొమ్ములు చెల్లించారు. ఈ నేపధ్యంలో సోమవారం రాత్రి నంది సేవను నిర్వహించారు. స్వామిఅమ్మవార్లను నంది,సింహ వాహనాలపై ప్రతిష్టించి పురవీధుల్లో ఊరేగించారు. ఏర్పాట్లును ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్లు పర్యవేక్షించారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన

**-సాయి సుధా ప్లే స్కూల్ ఏసీ క్యాంపస్ ప్రారంభం**



తిరుపతి,జూన్ 1 ప్రభాతవార్త: విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సాయి సుధా ప్లే స్కూల్ ఏసీ క్యాంపస్ ప్రారంభమైంది. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి పాదాల చెంత వెలసిన సాయి సుధా ప్లే స్కూల్ ఏసీ క్యాంపస్ ను సోమవారం డాక్టర్ రేఖ రాళ్లపల్లి,(యూఎస్ఏ), గుడివాడ వెంకట రామనాయుడు,అధ్యక్షుడు రామ్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్(యూఎస్ఏ),డాక్టర్ వైష్ణవి రాళ్లపల్లి (యూఎస్ఏ) డాక్టర్ బి.సుకుమార్, డాక్టర్ రాళ్ళపల్లి సుధారాణి, బి.అభిషేక్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నూతన స్కూల్ను రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కార్యక్రమానికి రాజకీయ, సామాజిక, విద్యా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అత్యుత్తమ విద్యను అభ్యసించడం ఎంతో అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నగరాలకు ఏమాత్రం తీసిపోని విద్యా సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులలో జ్ఞానంతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించే విద్యాసంస్థల అవసరం ప్రస్తుతం మరింత పెరిగిందన్నారు. ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి దోహదపడ తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులను కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులుగా కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమ న్నారు. ఆధునిక బోధనా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత విద్య, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. సాయి సుధా ప్లే స్కూల్ ఏసీ క్యాంపస్., విశిష్ట గుర్తింపు పొందాయని, వక్తలు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే విధంగా ప్రత్యేక బోధనా కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణలను అందించనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. ప్లే స్కూల్ ఇంచార్జ్ భార్గవి, రేవతి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఆధునిక తరగతి గదులు, స్మార్ట్ లెర్నింగ్ సదుపాయాలు, క్రీడా వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని వివరించారు. పాఠశాల యాజమాన్యం కల్పించిన మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను అభినందిస్తూ, ఈ విద్యాసంస్థ రానున్న రోజుల్లో ప్రాంతీయ విద్యా అభివృద్ధికి ఒక కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో అతిథులను యాజమాన్యం సన్మానించి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ,పుష్ప భార్గవి, రేవతి,రాజశేఖర్,లక్ష్మి ్మ, కళ్యాణి, భువనేశ్వరి, రాధ, భార్గవి, ఆశీఫా, శకుంతల, శారద, సుజిత, మహేశ్వరి, ధనలక్ష్మి ్మ, ద్రాక్షయని, కిరణ్,మున్నార్ బాషా, వెంకట ముని ,విద్యార్థులు,బాబు రెడ్డి, రామచంద్ర రెడ్డి, రాజేంద్రప్రసాద్, వివేక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టంగా ప్రజా సంక్షేమ పథకాలు సుధీర్రెడ్డి



శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పటిష్టంగా అమలు జరుగుతున్నాయని శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్రెడ్డి అన్నారు. గతంలో పరిపాలించిన వైకాపా నేతలు తమ అనుయాయులకు పెన్షన్లు అర్హత లేకున్నా అందజేసారన్నారు. అయినా వారికి అందిస్తూనే కొత్తగా అర్హత ఉన్న వారికి పెన్షన్లను అందించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వివరించారు. సోమవారం ఉదయం ఆయన తన స్వగ్రామమైన ఊరందూరులో ప్రభుత్వం అందించిన పెన్షన్లను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల పుణ్యమా అని ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తరువాత ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ మరో వైపు నిరు పేదలకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని వివరించారు. పెన్షన్ల పంపిణిలో ఆయనతో పాటు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్యానాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా జనాభా గణన

**- కలెక్టర్ సుమిత్కుమార్**



చిత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త: జిల్లాలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జనగణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సుమిత్కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లోని సమావేశ భవనంలో అధికారులతో జనగణనపై సమావేశం నిర్వహి ంచి అలాగే సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి జనాభా గణన పూర్తి చేసిన గృహాలకు డోర్ నెంబర్లు, నమోదు చేసిన వివరాలు, ఆన్లైన్లో నమోదు చేసిన సమాచారంను రికార్డులతో సరిపోల్చి పరిశీలించాలన్నారు. అలాగే ఖాళీగా వున్న, తాళం వేసిన గృహాలను ప్రత్యేకంగా పరిశీలించాలని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. గృహాలను తనిఖీ చేసి, డోర్ నెంబర్లు, యాప్లో నమోదైన సమాచారంను కలెక్టర్ పరిశీలించి పెండింగ్లో వున్న వాటిని త్వరితంగా పూర్తి చేయాలని తహసిల్దార్లను ఎంపిడిఓలను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి పొరబాట్లు జరుగకుండా కచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆయా మండలాల్లో ఎన్ని ఖాళీ గృహాలు, తాళం వేసిన గృహాలు వున్నాయని కలెక్టర్ తహసిల్దార్లు, ఎంపిడిఓలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 2011 జనాభాతో పోల్చితే ప్రస్తుతం ఎక్కువ వ్యత్యాసం వస్తే తహసిల్దార్లు వెంటనే ఆయా ప్రాంతాల్లో పునఃపరిశీలన చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం గృహగణనలో స్థానికంగా వున్న వారి వివరాలు ఉద్యోగం, ఉపాధి, వ్యాపారాలు, ఆరోగ్యం ఇతర అవసరాల కోసం వలసలు, ఊర్లకు వెళ్ళిన వారి వివరాలు వ్యత్యాసం లేకుండా పారదర్శకంగా నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ నెల 7వ తేదీ నుండి రెండు వారాల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ అనే విశిష్ట నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఈ కాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంతరిక్ష సాంకేతిక రంగంలో రాణిస్తున్న తేజ



కుప్పం, జూన్ 1 ప్రభాతవార్త: అంతరిక్ష సాంకేతిక (స్పేస్ టెక్నాలజీ ) రంగంలో పరిశోధనల కోసం ఏర్పాటైన సంస్థకు సహ వ్యవస్థాపకుడిగా, సిఇఓగా వ్యవహరిస్తూ కుప్పంకు చెందిన యువకుడు బి. తేజ ఆ రంగంలో విశేషంగా రాణిస్తున్నాడు. వైజాగ్ పట్టణంలోని ఇన్నోవేషన్ వ్యాలీలో రౌ ద్రానెక్స్ స్పేస్ టెక్నాలజీస్ సంస్థను తేజ తన స్నేహితులు సాయి ప్రకాష్ నవదీప్, వివేక్ రిషిలతో కలసి ప్రారంభించారు. 2024లో మొదలైన ఈసంస్థ తమ పరిధిని విస్తృత పరచుకుంది. మే 2025లో ఈసంస్థ ఢిల్లీలో జరిగిన గ్లోబల్ స్పేస్ ఎక్స్ప్లోరేషన్ కాన్ఫరెన్స్లో తమ పరిశోధనలను ప్రదర్శించింది. ఇస్రో అధ్వర్యంలో తిరుపతి ఐఐటి, హైదరాబాద్ ట్రిపుల్ ఐటి వారు నిర్వహించిన స్పేస్ ఐడియాథ్లాన్లో 2025 ఆగస్టులో విజేతలుగా నిలిచారు. 2025లో లండన్లో జరిగిన ఇంటర్నేషనల్ ఎల క్ట్రిక్ ప్రొపుల్షియన్ కాన్ఫరెన్స్కు ఈసంస్థ ఎంపికైంది. కాగా స్పేస్ టెక్నాలజీ రంగంలో అడుగుపెట్టి రాణిస్తున్న తేజను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. అంతరిక్ష పరిశోధనలు, పరికరాల తయారీకై సంస్థ స్థాపించి విజయవంతంగా నిర్వహిస్తున్న తేజను పలువురు స్థానికులు అభినందిస్తున్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## సంక్షేమ పథకాలను యధావిధి : ఎమ్మెల్యే




బాలాయపల్లి, జూన్ 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవాలనేదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. వెంకటగిరిలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నియోజకవర్గం స్థాయిలో ఈ విడత 54 మంజుకి 59 లక్షల 13 వేలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి టౌన్, రూరల్ బాలయపల్లి, డక్కిలి మండలాలకు సంబంధించి 26 మందికి 36 లక్షలు పంపిణీ చేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు దరఖాస్తు చేసుకున్న నివేదికలను సీఎం దృష్టికి తీసుకెళ్లి, ప్రతి నెల చెక్కులను మంజూరు చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసి రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, గొర్ల మండల పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి, నాయకులు మురళి గౌడ్, కోటేశ్వర్ రెడ్డి, ఏలేశ్వరం రామచంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన అపాచీ బస్సు

తడ,జూన్ 1 ప్రభాతవార్త: మాంబట్టు సెజ్ లోని అపాచీ పరిశ్రమ బస్సు సోమవారం సాయంత్రం కార్మికులను ఎక్కించుకొని దొరవారి సత్రం మండలం తనియాలి గ్రామానికి వెళుతుండగా అపాచీ రోడ్లో బస్సు టైరు పగలడంతో అదుపుతప్పి పక్కనే ఉన్న పరిశ్రమ గోడను ఢీ కొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న కార్మికులకు అదృష్టవశాత్తు ఎలాంటి గాయాలు కాలేదు. బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి తడ ఎస్సై కొండప్ప నాయుడు వారి సిబ్బంది చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు ప్రమాదానికి గల కారణాలను ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

## చేనేత శిక్షణ సంస్థలో ప్రవేశాలకు దరఖాస్తులు

బాలాయపల్లి, జూన్ 1 ప్రభాతవార్త: ప్రగడ కోటయ్య భారతీయ చేనేత శిక్షణ సంస్థలో ప్రవేశాలకు ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తులు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ప్రభాకర్ తెలిపారు. మూడు సంవత్సరాల ప్రవేశ కోర్సులకు పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులు అని చెప్పారు. ఐటిఐ ఇంటర్నెట్ పాస్ అయిన వారు నేరుగా రెండో సంవత్సరంలో చేరవచ్చు అని చెప్పారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా విధానం

**- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**




తడ,జూన్ 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా బడి పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు అవసరమయ్యే విద్యా సామాగ్రి నాణ్యమైన భోజన వసతులు కల్పిస్తూ ప్రభుత్వ బడుల్లో పండుగ వాతావరణాన్ని కల్పిస్తుంది అందులో భాగంగా సోమవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా బడి పిలుస్తోంది ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నెలవల విజయశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని నిరుపేదలకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువమంది విద్యార్థులు చేర్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. డీఈవో కెవిన్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంలో ముందంజలో ఉన్నారని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు వేములు మల్లికార్జునరావు అవును డీఈవో ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు టిడిపి నాయకులు రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన్ శ్రీధర్, జిల్లా అధికార ప్రతినిధి కామిరెడ్డి మురళి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సెల్వం, బొమ్మన్ పళని, టికే శ్రీనివాసన్, నీలకంఠం జీవా, రామ్మూర్తి, గుణసుందరి, రవి, తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహం




తడ, తడ,జూన్ 1 ప్రభాతవార్త: ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సూళ్లూరుపేట వారి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రధానంగా విద్యకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలు విద్యా సామాగ్రి అందజేస్తున్నారు. తడ-సూళ్లూరుపేట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారు నగదు ప్రోత్సాహం, ప్రశంసా పత్రాలు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. మెదటి స్థానానికి 5116 రూపాయలు, రెండవ స్థానానికి 4116 రూపాయలు ముడవ స్థానానికి 3116 రూపాయలు నగదు ప్రోత్సాహాలు అందజేశారు సేవా సంస్థ ప్రతినిధులను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అభినందించి శాలువాతో సన్మానించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



తడ,తడ,జూన్ 1 ప్రభాతవార్త: సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ సోమవారం తడ పంచాయతీ పరిధిలోని సుజాత నగర్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పెన్షన్లు అందుతున్నాయా లేదా అంటూ ఆరా తీశారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తుందని ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నాడని, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు యువనేత లోకేష్ బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## డాక్టర్ మునుస్వామికి కన్నీటి వీడ్కోలు



తడ,తడ,జూన్ 1 ప్రభాతవార్త: ప్రముఖ సిమ్స్ మాజీ వైద్యులు డాక్టర్ మునుస్వామి రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందారు. వారి స్వగ్రామం మాంబట్టు గ్రామంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. బంధు మిత్రులు శ్రేయోభిలాషులు జన సమూహం నడుమ డాక్టర్ మునుస్వామికి కన్నీటి వీడ్కోలు పలికారు. వారి వద్ద వైద్య సేవలు పొందిన వారు అధిక సంఖ్యలో పాల్గొని, వారు చేసిన సేవల ను కొనియాడారు. వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మాజీ మంత్రి పరస వెంకటరత్నయ్య డాక్టర్ మునుస్వామి అంత్యక్రియల్లో అన్నీ తానే వ్యవహరించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, కోనేటి ఆదిమూలం, నరసింహ యాదవ్, చింతల సతీష్ చంద్ర, జెట్టి వేణు రాజకీయ ప్రముఖులతో పాటు వైద్య బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుగురు ఉద్యోగులకు పదోన్నతులు

తిరుపతి విద్య, జూన్ 1 ప్రభాతవార్త: ఉద్యోగుల పదోన్నతుల విషయంలో నాన్టీచింగ్ సంఘం నాయకత్వం ప్రత్యేక చొరవ తీసుకుంది. సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి ఆరుగురు ఉద్యోగులకు పదోన్నతులు మంజూరు చేయించేలా కృషి చేశారు. ఈ ప్రక్రియలో ఒకరికి సహాయ పరిపాలనా అధికారి, ఇద్దరికి సూపరింటెండెంట్, ముగ్గురికి సీనియర్ అసిస్టెంట్ హోదాల్లో పదోన్నతులు లభించాయి. పదోన్నతులు పొందిన ఉద్యోగులను సంఘం నాయకులు అభినందించి, వారి సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి గుర్రంకొండ నెల్లూరు సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు కోటగారం మురళి, ముత్తువేలు, గురుప్రసాద్, మీడియా కో ఆర్డినేటర్ మనోజ్ కుమార్ సింగ్ తో పాటు కార్యవర్గ సభ్యులందరూ పాల్గొని ఉద్యోగుల పదోన్నతుల కోసం కృషి చేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పనిచేస్తుందని

**CHANGE OF NAME**

I,**YELLAMSETTY SIVA PRASAD** (Old Name), S/o Yallamsetty Venkateswarlu, A/at D.No.19-3-1/PC4, Kaikala Cheruvu, Posatal Colony, Tirupati, A.P. , I have changed my surname to **YALLAMSETTY SIVA PRASAD.** Henceforth I shall be known as **YALLAMSETTY SIVA PRASAD** (New Name)

# తిరుపతి డివిజన్

## జేఈఈ అడ్వాన్స్‌లో నారాయణ విద్యార్థుల సత్తా

తిరుపతి విద్య జూన్ 1 ప్రభాత వార్త

జేఈఈ అడ్వాన్స్డ్-2026 ఫలితాల్లో తిరుపతి నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరోసారి తమ సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ డీజీఎం కొండలరావు విద్యార్థులను అభినందించారు. స్థానిక ఎం.ఆర్.పల్లి నారాయణ ఐఐటీ అకాడమీలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ విద్యార్థి వెల్దుర్తి హర్షిత్ 360 మార్కులకు గాను 308 మార్కులు సాధించి ఓపెన్ విభాగంలో 15వ జాతీయ ర్యాంకు పొందడంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో చదివిన విద్యార్థులలో అగ్రస్థానంలో నిలిచాడని తెలిపారు. అలాగే అన్వి వసంత 198వ ర్యాంకు, నరేంద్రబాబుగారి మహిత్ 238వ ర్యాంకు, గొర్లె ప్రవీణ్ 296వ ర్యాంకు, మద్దిపట్ల చక్ర శ్రీకర్ 917వ ర్యాంకు సాధించి విశేష ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. ఓపెన్ విభాగంలోనే తొలి 20 ర్యాంకులలో ఒకటి, తొలి 300 ర్యాంకులలో నలుగురు, తొలి వెయ్యి ర్యాంకులలో ఐదుగురు, తొలి ఐదు వేల ర్యాంకులలో తొమ్మిది మంది, తొలి పది వేల ర్యాంకులలో 21 మంది విద్యార్థులు స్థానం సంపాదించడం విశేషమన్నారు. మొత్తం మీద వంద మందికి పైగా విద్యార్థులు దేశంలోని ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు అర్హత సాధించనున్నారని తెలిపారు. ఈ విజయాలు విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం ఫలితమని పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని



ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్ ఎ. శ్రీనివాసరావు, అధ్యాపకులు ఫణీంద్ర చౌదరి, విజయ్‌కుమార్, వెంకట్‌కిరణ్, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, డీన్లు వేణుగోపాలరావు, చక్రవర్తి, సురేష్, ఏజీఎం గోపీచంద్, ప్రిన్సిపాల్ సుధాకర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో అశ్వమేధ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి విద్య జూన్ 1 ప్రభాత వార్త




జేఈఈ అడ్వాన్స్డ్-2026 ఫలితాల్లో అశ్వమేధ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, టి.ఎం. గోవర్ధన్ తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మార్ పల్లి సర్కిల్‌లోని అశ్వమేధ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ సంస్థకు చెందిన 12 మంది విద్యార్థులు పరీక్షలో అర్హత సాధించగా, వారిలో ఐదుగురు ప్రతిష్ఠాత్మక సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించే ర్యాంకులు సాధించారని చెప్పారు. వివిధ విభాగాల్లో కే. సంధ్య 1385వ ర్యాంకు, పి. భావన్ 1950వ ర్యాంకు, జి. హాసిని 2322వ ర్యాంకు, డి. అఖిల్ 6447వ ర్యాంకు, ఆర్. ఉషశ్రీ 7627వ ర్యాంకు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల సమర్థ బోధన, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని డైరెక్టర్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత ర్యాంకులు సాధించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. అనంతరం ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమతి, ఏజీఎం మోహన్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 161 మంది గైర్హాజరు

తిరుపతి విద్య జూన్ 1 ప్రభాత వార్త



తిరుపతి జిల్లాలో సోమవారం నిర్వహించిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ప్రాంతీయ తనిఖీ అధికారి (ఆర్ఐఒ) రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పరీక్షల హాజరు వివరాలను ఆయన సోమవారం వెల్లడించారు. ఉదయం నిర్వహించిన పరీక్షలకు జిల్లాలోని 52 కేంద్రాల్లో మొత్తం 1,313 మంది విద్యార్థులకు అవకాశం కల్పించగా, వారిలో 1,155 మంది హాజరై పరీక్షలు రాశారని చెప్పారు. 158 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం నిర్వహిం చిన పరీక్షకు నలుగురు విద్యార్థులకు అవకాశం కల్పించగా, ఒకరు మాత్రమే హాజరయ్యారని, ముగ్గురు గైర్హాజరయ్యారని తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం పరీక్షలను కలిపి మొత్తం 1,317 మంది విద్యార్థులకు అవకాశం కల్పించగా, 1,156 మంది హాజరయ్యారని, 161 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం హాజరు శాతం 87.78గా నమోదైందన్నారు. పరీక్షలు అన్ని కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించబడినట్లు ఆర్ఐఒ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. అధికారులు, కేంద్ర నిర్వాహకులు, పర్యవేక్షకుల సమన్వయంతో పరీక్షల నిర్వహణ విజయవంతంగా సాగిందని ఆయన పేర్కొన్నారు.

## దక్షిణ కోస్తా రైల్వే జోన్ పట్ల హర్షం:: పంతగాని




రైల్వేకోడూరు రూరల్, జూన్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఈనెల 1 నుండి దక్షి ణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. సోమవారం రైల్వేకోడూరు లోని రైల్వే స్టేషన్ నందు బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1 నుండి దక్షి ణ కోస్తా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయడం పట్ల ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు, పోర్టులు, పరిశ్రమలకు, నాలుగు డివిజన్లకు ఒకటే పరిపాలన, రవాణా సామర్థం పెంపు తదితర అంశాలు ఇందులోకి వస్తాయని అదేవిధంగా సంబంధిత ఉన్నతాధికారులు బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీనిపై రైల్వే ఉన్నతాధికారులతో పాటు సంబంధిత పరిపాలన నాయకులు చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతురాజు నవీన్, నార్జల హేమరాజ్, జనసేన నాయకులు ముత్యాల కిషోర్, అమర్, బిజెపి నాయకురాలు కుప్పాల జ్యోతి, హేమంత్, రామకృష్ణ తోపాటు కూటమికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ..**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పండుగ వాతావరణం లో అందజేయడం జరుగుతుందని, ముఖ్యంగా ఒంటరి మహిళలు, అనాథలు, వృద్ధులు, వికలాంగులకు ఎంతో అండగా ఈ పెన్షన్ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఇందులో ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండా సంబంధిత అధికారుల ద్వారానే సంబంధిత వ్యక్తులకు పెన్షన్ అందజేయడం జరుగుతుందని తెల్లవారుజామునే వృద్ధులకు పెన్షన్ వచ్చిందని అనడంతో వారి ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుందని, ఎప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పెన్షన్ దారులు అండగా ఉండాలని అనడంతో కొంతమంది వృద్ధులు అలాగేనయ్య పంతగాని అని చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు.

## విట్టయ్యపాలెంలో వైభవంగా శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి తిరునాళ్ళు



వరదయ్యపాలెం, జూన్ 1, ప్రభాతవార్త

వరదయ్యపాలెం మండలంలోని విత్యయ్యపాలెం గ్రామంలో అంకాలమ్మ తిరనాళ్ళను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్దలతో గ్రామ నడి బొడ్డున వెలసిన శ్రీ పోలేరమ్మ తల్లి రూపమైన వేప చెట్టుకి, ఎంతో మహిమగల మహాలక్ష్మమ్మకు మేళా తాళలతో, డప్పుల చప్పుళ్లతో, ఆట పాటలతో ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా బాణాసంచా కాలుస్తూ ఆబాల గోపాలం, పసుపు కుంకుమలతో, చీర సారేలు తీసుకుని అంబళ్లు ఎత్తుకుని ఊరేగింపుగా వచ్చి మొక్కులు చెల్లించి నైవేద్యం సమర్పించారు. తదుపరి సాయంత్రం ఊరికి ఎగువ బాగానా కొలువున్న ఎంతో మహిమ శక్తి గల గ్రామదేవత (వేప చెట్టు) అంక్కమ్మ తల్లికి పొంగల్లు పొట్టేలు సమర్పించి ఆ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరలో తమ తమ బంధువులు చుట్టాలు చుట్టూ ప్రక్కల గ్రామస్తులు పాల్గొని గ్రామ దేవతలు అయిన మహాలక్ష్మమ్మను, అంకమ్మ తల్లులను దర్శించికొని మొక్కులును తీర్చుకొని తమకోర్కెలు నెరవేరేల దీవించాలని కోరుకున్నారు.

## ఎన్‌టీఆర్ భరోసాతో పేద జీవితాల్లో వెలుగులు - ఎంపీడీవో

కేవీబీపురం, జూన్ 1 ప్రభాతవార్త: ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లపంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు విరాజిల్లుతున్నాయని కేవీబీ పురం ఎంపీడీవో మాలతి పేర్కొన్నారు. మండలంలో సోమవారం ఉదయం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. 1వ తేదీ పింఛన్లను పంపిణీ మండల సిబ్బంది, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది 5784 మంది పింఛన్‌దారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం మేరకు పింఛన్ల పంపిణీలో కేవీబీ పురం మండలం, జిల్లాలో ప్రథమ స్థానం నిలిచిందని ఎంపీడీవో తెలిపారు.

## ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులకు చేయూత - ఎమ్మెల్యే



సత్యవేడు, జూన్ 1 ప్రభాతవార్త: ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీతో వృద్ధులకు, వితంతువులకు, ప్రత్యేక అవసరాలు వారికి ప్రభుత్వం చేయూతను అందిస్తుందని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు. జూన్ 1వ తేదీ సోమవారం ఎమ్మెల్యే పిచ్చాటూరు మండలం పులికుంద్రంలో పర్యటించి ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే పింఛన్లు భారీగా పెరిగిందని, తద్వారా వృద్ధులు, వితంతువులు, ప్రత్యేక అవసరాల వ్యక్తులు అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు. అలాగే స్పౌస్ ద్వారా వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు అవుతోందని, రాష్ట్రంలో కొన్ని లక్షల మంది వితంతువులు దీని ద్వారా లబ్ధి పొందనున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్‌రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, నాయకులు పద్మరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మాంబట్టు గ్రామానికి ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకుని స్విమ్స్ రిటైర్డ్ డాక్టర్ మునస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## నాగలాపురంలో ఎన్‌టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం



నాగలాపురం, జూన్ 1 ప్రభాతవార్త:

నాగలాపురం మండల కేంద్రంలో సోమవారం ఎన్‌టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ జాన్సన్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో నాగలాపురం ఐటీడీపీ అధ్యక్షుడు నరేంద్రరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాసయాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం, సుబ్రమణి పాల్గొన్నారు.

## డిసిఆర్‌బి ఎస్ఐ షేక్షావలీకి సిఐగా పదోన్నతి

తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త:

తిరుపతి పోలీస్ జిల్లా డిసిఆర్‌బిలో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్‌షావలీకి సిఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు సోమవారంసాయంత్రం కర్నూలు రేంజి డిఐజి కోయప్రవీణ్ ఉత్తర్వులు జారీచేశారు. కర్నూల్ రేంజ్ లో మొత్తం 12 మంది ఎస్ఐలకు సిఐలుగా పదోన్నతులు లభించాయి. సిఐగా షేక్షావలి పదోన్నతి పొందారు.

## తిరుపతిలో అకడమిక్ ఓవర్సీస్ శాఖ ప్రారంభం

తిరుపతి విద్య జూన్ 1 ప్రభాత వార్త




తిరుపతి నగరంలో అకాడమిక్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన శాఖను సోమవారం ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ప్రారంభిం చారు. స్థానిక హరేరామ హరేకృష్ణ రోడ్డులోని మాధురి రెమిడీ ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ శాఖను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. విదేశీ విద్యపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఇలాంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విదేశీ విద్య ప్రపంచ స్థాయి అవకాశాలకు మార్గం చూపుతుందని, విద్యార్థులకు అవసరమైన సమాచారం, సహాయం అందించడం అభినందనీయమన్నారు. విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో ఈ సంస్థ శాఖ ఏర్పాటు కావడం సంతోషకర పరిణామమని చెప్పారు. ఇప్పటి వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి నగరాల్లో సేవలందిస్తున్న సంస్థ తిరుపతిలో కూడా కార్యకలాపాలు ప్రారంభించడం స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సంస్థ నిర్వాహకులు అన్నే సుదీర్, లక్ష్మీ ్మ తులసి మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు, వీసా, పాస్‌పోర్టు సంబంధిత సేవలు అందించడంతో పాటు విదేశాల్లో అవసరమైన సహాయ సహకారాలు కూడా కల్పిస్తామని తెలిపారు. విద్యార్థుల విదేశీ విద్యా ప్రయాణాన్ని సులభతరం చేయడానికి అన్ని విధాలా సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హేమంత్, బాలిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పంజం రామలక్ష్మమ్మ మృతి బాధాకరం

### వైసిపి నాయకులు రామిరెడ్డి ద్వాజా రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జూన్ 1 ప్రభాతవార్త



రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట తూర్పుపల్లి నందు దివంగత మాజీ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మాజీ నీటి సంఘం వైసీపీ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి మాతృమూర్తి రామలక్ష ్మమ్మ మృతి అత్యంత బాధాకరమైన విషయమని రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ద్వాజారెడ్డి అన్నారు. సోమవారం ఆమె మృతి వార్త సమాచారం తెలుసుకొని రామిరెడ్డి రాజారెడ్డి హుటా హుటిన అనంతరాజుపేట తూర్పుపల్లికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమెకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలు అందరి కి అందుబాటులో ఉంటూ మంచి చెడులు చెబుతూ గ్రామంలో భార్యాభర్తలు అన్యోన్యంగా ఉంటూ చక్కటి కుటుంబ పాలనను నిర్వహించేవారు అని ఆమె ఆకస్మిక మృతి చెందడం బాధాకర విషయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కొండూరు అజయ్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయి, ప్రముఖ కాంట్రాక్టర్ చియ్యవరం వేణుగోపాల్ రెడ్డి, అనంతరాజుపేట మైనార్టీ నాయకులు షేక్ షఫీ, సర్పంచులు ఆర్వి రమణ, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, కే ఎస్ ఆర్, కృష్ణారెడ్డి, గౌతంరెడ్డి, పంజం శ్రీ వర్ధన్ రెడ్డి తోపాటు డాల్ఫిన్ డేల్ స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి వినతి

నాగలాపురం, జూన్ 1 ప్రభాతవార్త:

నాగలాపురం మండల పరిధిలోని టీటీడీ ఆర్చి నుంచి బజారువీధి మీదుగా చివరి టీటీడీ ఆర్చి వరకు సుమారు 3 కి.మీ మేర సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నాగలాపురం ఎంపీడీవో తేజస్వినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగలాపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ టీటీడీ ఆర్చి నుంచి బజారువీధి వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు అధికంగా వినియోగించే మార్గమని తెలిపారు. ప్రస్తుతం రహదారి దెబ్బతిన్న కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ నాయకులు సమర్పించిన వినతిపత్రంలో ఈ రహదారికి శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా ఇరుకుగాను రెండు పక్కల వ్యాపారస్తులు ఆక్రమణకు గురై రాకపోకకు ఇబ్బందిగా ఉండడం వలన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేటప్పుడు రోడ్డును వెడల్పు చేసే అవకాశం ఉందని, దీని వలన ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి, పురుషోత్తం, సుబ్రమణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాధ్యతలు నరసింహులకే

సత్యవేడు, జూన్ 1 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నరసింహులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య అధ్యాపకులుగా పని చేస్తున్న నరసింహులు పదోన్నతిపై సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నరసింహులు బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ నరసింహులుని కళాశాల అధ్యాపకులు పలువురు శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి సాయిశక్తుల కృషి చేస్తానన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపు కోసం అధ్యాపకుల సహకారంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## నీలం సంజీవరెడ్డి సేవలు చిరస్మరణీయం: యస్వీయూ ఉపకులపతి



తిరుపతి విద్య, జూన్ 1 ప్రభాత వార్త

భారతదేశ ఆరవ రాష్ట్రపతి స్వర్గీయ నీలం సంజీవరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా శ్రీవేంక టేశ్వర విశ్వవిద్యాలయంలోని వారి విగ్రహానికి సోమవారం అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య టాటా నరసింగరావు మాట్లాడుతూ, 1954లో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపనలో నీలం సంజీవరెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యస్వీయూ ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం 1958లో నీలం సంజీవరెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందని గుర్తుచేశారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన దూరదృష్టి ఫలితంగానే వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, నాన్‌టీచింగ్ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి, విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొని నీలం సంజీవరెడ్డికి నివాళులర్పించారు.

## నేడు వై కోటలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు..

### ఎస్సై మహేష్ నాయుడు



ఓబులవారిపల్లి 1 జూన్ ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రతినెల మండలంలో ఒక గ్రామంలో మహిళల భద్రతపై మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మంగళవారం ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామంలో మహిళలకు భద్రతపై అవగాహన తదితర విషయాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని, సైబర్ నేరాలు. అలాగే సెల్ ఫోన్ మహిళలు మెడలో బంగారు చోరీలు తదితర విషయాలపై అప్రమత్తంగా ఉండేందుకు పోలీసులు ప్రత్యేకించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయి అధికారులు కూడా హాజరుకావాలని ఎస్సై మహేష్ నాయుడు సూచించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు సిఐ శ్రీనివాస్ రావు మరియు ఓబులవారిపల్లి మండల అధికారులు పాల్గొనాలని కోరుతున్నామన్నారు.

## తడుకు రైల్వేస్టేషన్ వద్ద గేటు మరమ్మతులు



వడమాలపేట, జూన్ 1 ప్రభాతవార్త: వడమాలపేట మండలం తడుకు రైల్వేస్టేషన్ సమీపంలో కి.మీ 118/34-36 పైన అబ్బికంద్రిగ రైల్వేగేటు మరమ్మతుల నిమిత్తం రెండు రోజులు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు గేటు మూసివేసి మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఈ రెండు రోజులు వాహనాలు శ్రీ బొమ్మరాజపురం మీదుగా మళ్లిస్తున్నట్లు వడమాలపేట ఎస్ఐ హరీష్ తెలిపారు.

## డాక్టర్ తిప్పారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



తిరుపతి విద్య జూన్ 1 ప్రభాత వార్త

డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల అధినేత డాక్టర్ తిప్పారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ, న్యాయ విద్యా రంగంలో విశిష్ట సేవలందిస్తూ ఎందరో న్యాయమూర్తులు, న్యాయవాదులను సమాజానికి అందించిన గొప్ప విద్యావేత్త డాక్టర్ తిప్పారెడ్డి అని కొనియాడారు. విద్యా రంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, భవిష్యత్తులో మరిన్ని విద్యా సంస్కరణలకు నాంది పలకాలని ఆకాంక్షి ంచారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ వారి ఉన్నత విద్యకు అండగా నిలుస్తున్నందుకు అభినందనలు తెలిపారు. డాక్టర్ తిప్పారెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు విద్యా సేవలను కొనసాగించాలని నారాయణ గౌడ్ ఆకాంక్షి ంచారు.

## 33శాతం మహిళా రిజర్వేషన్లలో

# బిసి మహిళల వాటా ఎంత?

చిత్తూరురూరల్, జూన్ 1 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ మహానాడులో పార్లమెంటు బిల్లుతో సంబంధం లేకుండా పార్టీ పరంగా చట్టసభలలో 33శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు జరుపుతామన్న నిర్ణయాన్ని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేష్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, అందులో బిసి మహిళల సబ్ కోటా సంగతి తేల్చాలంటూ ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘ చిత్తూరు జిల్లా అధ్యక్షులు జ్ఞాన జగదీష్ కోరారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా 33 శాతం రిజర్వేషన్‌లలో బిసి మహిళలకు సబ్‌కోటా కేటాయించేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా కలెక్టరుకు వినతి పత్రం అందజేసారు. అన్ని రంగాల్లో వెనుకబడిన బిసి మహిళలు అన్ని హంగులున్న ఆదిపత్య పెత్తందారి మహిళలతో ఎన్నికల్లో పోటీపడి చట్టసభలలో అడుగుపెట్టడం అసాధ్యమని, ఆనాడు యుగపురుషుడు ఎన్‌టిఆర్ మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తిహక్కు కల్పించి దేశానికి దిక్సూచి అయిన విధంగా



నారాచంద్రబాబు, లోకేష్‌లు చట్టసభలలో మహిళా రిజర్వేషన్లు ప్రకటించి భారతదేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అలాగే మొత్తం మహిళల జనాభాలో సగానికి పైగా వున్న బిసి మహిళలకు 33శాతం మహిళా రిజర్వేషన్లలతో 3వ వంతఉ 11శాతం ఉపకోటా కేటాయించి వెనుకబడిన తరగతులు మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు.

## పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి - కోదండయ్య

విజయపురం, జూన్ 1 ప్రభాతవార్త:

నగరి సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన ప్రజా సమస్యలు పరిష్కరించాలని, పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ నగరి ఆర్డీవో అనుపమకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ నగరి మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ లే ఔట్లలో ఇంటి స్థలాలు క్రమబద్ధీకరించి పూర్తి స్థాయిలో ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో మున్సిపల్ కార్మికులకు సీపర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని, విజయపురం మండలంలోని పాతార్కాడు గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సుమారు 120మందికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో పలుమార్లు పోరాటాలు నిర్వహించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. తహసీల్దార్ ఇంటి స్థలాలకు సంబంధించి భూమిని గుర్తించి లే అవుట్ కూడా వేస్తామని చెప్పారు. అయినా ఇంత వరకు ఇవ్వలేదు, కావున వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ పార్టీ డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిసమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వేలన్, రైతు సంఘం నాయకులు రాజవేలు,

# తిరుపతి డివిజన్

## చెరువు సమస్యను పరిష్కరించిన ఎంఎల్ఏ



శ్రీకాళహస్తిరూరల్, జూన్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం తొండమనాడు గ్రామం చెరువులో చేపలు పట్టుకునే బాధ్యతను బైదేవతమ్మ మత్స్య సహాకార సంఘానికి మోక్షం లభించినట్లు సోమవారం ప్రకటించారు. 14 గ్రామాలకు సాగునీరందిస్తున్న తొండమనాడు చెరువులో చేపలు పట్టుకునే బాధ్యతను బైదేవతమ్మ మత్స్య సహాకర సొసైటికి అప్పగించినట్లు సమాచారం. తెలుగుదేశం పార్టీ నాయకుల చొరవతో ఈ సమస్యపరిష్కరింపబడినట్లు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్ వివరించారు. 20సంవత్సరాల నుంచి ఒకే వర్గానికి చెందిన 21 మందితో సొసైటీ ఏర్పాటు చేసి ఇష్టాను సారంగా చేపలు పట్టుకుంటున్నారని వివరించారు. ఇతర మత్స్యకారులకుఅవకాశం లేకుండా ఒకే వర్గానికి అవకాశం లభించేది. ఈ సమస్యను స్థానిక శాసనసభ్యుడు బబొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దాంతో సుధీర్‌రెడ్డి ఈసమస్యకు సంబంధించి అధికారులతో చర్చించారు. సోమవారం స్పెషల్ ఆఫీసర్ ఎడి ఫిషరీస్(గూడూరు) అధికారి సమావేశం నిర్వహించారు. చట్టపరంగా జరిగిందని ఏక పక్షం కాదని అందరుకలసి చెరువులో చేపలు పట్టుకోవచ్చునని ఆదేశాలు జారి చేసారు. దాంతో మత్స్యకారులు శాసనసభ్యునికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుపై హర్షాతిరేకాలు

**- పాకాల రైల్వే స్టేషన్‌లో కొబ్బరికాయలు కొట్టి, మిఠాయిలు పంచి సంబరాలు**



పాకాల, జూన్ 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. సోమవారం పాకాల రైల్వే స్టేషన్ ఆవరణలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి అధ్యక్షుడు సూరినేని బుజ్జిబాబు నాయుడు ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాష్ట్రానికి దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం శుభపరిణామమని అన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రానికి అధిక ఆదాయం సమకూరి అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో చిత్తూరు, రేణిగుంట, తిరుపతి రైల్వే స్టేషన్, అలిపిరి, తిరుచానూరు, కోడూరు ప్రాంతాల్లో కూడా ఇదే తరహా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. నూతన రైల్వే జోన్ పరిధిలో ఐదవ రైల్వే డివిజన్‌గా బాలాజీ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాకాలలో సుమారు 314 ఎకరాల రైల్వే భూమి అందుబాటులో ఉన్నందున ఇక్కడే బాలాజీ రైల్వే డివిజన్ కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు అయితే తిరుపతి జిల్లా అభివృద్ధి వేగవంతం అవుతుందని, పాకాల ప్రాంతం కూడా మరింత అభివృద్ధి చెందడంతో పాటు అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. డివిజన్ ఏర్పాటు జరిగే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, ప్రస్తుతం శాంతియుత పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి ప్రభుత్వం, రైల్వే శాఖ త్వరితగతిన బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి. బాబు, నిఖిల్ చౌదరి, ఆర్.వి. ప్రసాద్, రాధాకృష్ణ, మందలపు వెంకటేష్ బాబు, మచ్చా వేణుగోపాల్ నాయుడు, పీఆర్సీ సురేంద్రబాబు, ప్రసాదరావు, సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి, అఖిల్ లు పాల్గొన్నారు.

## ఘనంగా అర్జున తపస్సు



గుడిపాల, జూన్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని పాపసముద్రం నందు వెలసిన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహాభారత మహోత్సవాల్లో భాగంగా సోమవారం అర్జున తపస్మాన్ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అర్జున వేషధారి శివశక్తి తపస్సు మానును ఆధిరోహించి ఒకొక్క మెట్టు ఎక్కుతూ ఒకొక్క పద్యం పాడుతూ వెళ్ళాడు. తపస్సు మాను పైకి ఎక్కిన అనంతరం అర్జునుడు అక్కడి నుండి నిమ్మకాయలు విసరయడంతో సంతానం లేని మహిళలు ఈ నిమ్మకాయలు తీసుకోవడం కోసం ఎగబడ్డారు. అనంతరం భగవతారిణి గీతాంజలి అర్జున తపస్సును కథ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మొగిలిరెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ చిట్టిబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా తిరుపతిలో పారిశుద్ధ్యం

ఎం.ఎల్. ఎ ఆరణి శ్రీనివాసులు., జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్




తిరుపతి కార్పొరేషన్, జూన్ 1 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా తిరుపతిలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌పరిధిలోని ఎల్.ఎస్. నగర్ 22వ డివిజన్‌లో తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు తిరుపతి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి లతో కలసి సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ఒక నెలపాటు నాలుగు బృందాల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిమిత ప్రాంతాలను ఎంపిక చేసి ఇంటెన్సివ్ మోడ్‌లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం చేయడం ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యం అని వివరించారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో సుమారు 25 కిలోమీటర్ల స్టార్మ్ వాటర్ డ్రైన్స్, 65 కిలోమీటర్లకు పైగా ప్రధాన కాలువలు ఉన్నాయని, వీటిలో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షాకాలంలో నీటి నిల్వలు, వరద సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు.డ్రైనేజీలు మూసుకుపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అలాగే దుర్వాసనలు, కాలనీల్లోకి నీరు చేరడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తాయని చెప్పారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీలను పూర్తిగా శుభ్రపరచడంతో పాటు అవసరమైన మరమ్మతులు కూడా చేపడుతున్నామని వెల్లడించారు. స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరంలోని మురుగు కాలువలు, స్టార్మ్ వాటర్ డ్రైన్ల ప్రక్షాళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక కాలనీ వాసులతో కలిసి నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం మొదటి వారంలో లక్ష్మీపురం జంక్షన్ చేపల మార్కెట్ పరిసరాల్లో నిర్వహించామని, రెండో వారంలో నగరంలోని కాలువలు, నాలాలు, చెత్తతో బ్లాక్ అయిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శుభ్రత చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొని నగర వ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. నెల రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి వారం ఒక రోజు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములై నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు, కార్మికులు ఎన్ సి సి విద్యార్థులు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

తిరుపతి,జూన్ 1 ప్రభాతవార్త: తిరుపతి డిబిఆర్ హాస్పిటల్ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఐస్ మహల్ సమీపంలోని నెహ్రూ నగర్ కు చెందిన కార్తిక్(29) ప్రాణాలు కోల్పోయాడు. క్రికెట్ మ్యాచ్ చూసి ఇంటికి వస్తుండగా కుక్కలు అడ్డు రావడంతో తప్పించబోయి డివైడర్ను ఢీకొని ద్విచక్రవాహనంలోంచి క్రిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి శ్రీనివాసులు ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ప్రమాద ఘటనపై విచారిస్తున్న ఈస్ట్ ఎస్సై స్వాతి.

## మేర్లపాకలో డ్రగ్స్‌పై దండయాత్ర 2.0

ఏర్పేడు,జూన్ 1 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామానికి సమీపంలోని పుష్పిత్ స్టీల్ ఫ్యాక్టరీ ఆవరణలో జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు డ్రగ్స్ పై అవగాహన,డ్రగ్ డిటెక్షన్ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమాల్లో రేణిగుంట డివైయస్‌పి వై.శ్రీనివాసరావు, సిఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ రవిప్రకాష్ వారి సిబ్బంది పాల్గొన్నారు. అదనపు ఎస్పి (క్రైమ్) అర్ల శ్రీనివాసరావు సారథ్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష చేద్దాం- మత్తును వదిలిద్దాం అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమాల్లో పోలీసు శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రగ్‌డిటెక్షన్ బస్సు, గంజాయి వినియోగాన్ని గుర్తించే ఆధునిక పరీక్షా కిట్ల సహాయంతో తనిఖీలు చేపట్టారు. 200 మందికి పైగా వ్యక్తులను గంజాయి పరీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత భవిష్యత్తునునాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం, నిల్వ రవాణ,విక్రయాలపై తిరుపతి ఎస్పి ఆదేశాలతో నిఘా పెంచుతున్నట్లు వివరించారు. సమాజాన్ని మత్తు రహితం చేయటమే లక్ష్యంగా వివరించారు. డ్రగ్ పరీక్షల్లో మొదటి సారి పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు తగిన కౌన్సెలింగ్ అందించి అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో రేణిగుంట డివైయస్‌పివై.శ్రీనివాసరావు, ఏర్పేడుసిఐ శ్రీకాంత్‌రెడ్డి,ఎస్ఐ రవిప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు. ఏర్పాట్లును పుష్పిత్ అసిస్టెంట్‌జనరల్ మేనేజర్ పి.రామకృష్ణమాచారి వారి సిబ్బంది పర్యవేక్షించారు.



## గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మెన్



శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి నిర్వహిస్తున్న లోబావిలోని గోశాలను ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, సభ్యుడు నాగరాజుకలసి తనిఖీ చేసారు.ఇక్కడ సుమారు 12వందల పశువులు ఉన్నాయి. వాతావరణం మారుతున్న తరుణంలో పశువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.అంతేకాక ఇక్కడ వాతావరణ పరిస్థితిని పరిశీలించారు. గోవులకు దాణా, గోశాల నిర్వహణను పరిశీలించారు. గోసంరక్షణకు వేసవిలో ఆవులను వేడి నుంచి కాపాడటానికి స్ప్రింకర్లు లేదా పొగర్ సిస్టమ్ అత్యంత ప్రభావంతమైన పద్ధతి అవుల చర్మంపై నీటిని చల్లి గాలి ద్వారా అవిరి అయ్యేలా చేయటం వల్ల శరీర ఉష్ణోగ్రత వేగంగా తగ్గుతుందని ఇలా చేయటం వల్ల గోవులకు వడ దెబ్బ తగలదని దీనిని అవలంభించాలన్నారు.

## లో ఓల్టేజి సమస్య పరిష్కారం



శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని బంగారమ్మ కాలనీ లోని ప్రజలకు లో వోల్టేజి సమస్యను విద్యుత్ అధికారులు పరిష్కరించారు. ఈ కాలనీ వాసులు గత రెండు సంవత్సరాలుగా లో వోల్టేజి సమస్యతో సతమతమౌతున్నారు.ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు మొరబెట్టు కున్నారు. అయితే సంబంధిత అధికారులు సమస్యను సాగదీసారు.ఈ కాలనీలో వంద కుటుంబాలు సమస్యతో సతమతమౌతున్నారు. ఎన్నో సార్లు అధికారుల దృష్టికి సమస్యను తెచ్చినా రాజకీయ వత్తిళ్ళు అంటూ దాటవేస్తూ వచ్చారు. కాలనీ వాసులు సమస్యను ఇటీవల సిపిఎం దృష్టికి తీసుకురాగా వారు ధర్నాలు అందోళనలు చేపట్టారు. స్పందించిన విద్యుత్‌శాఖాధికారులు సోమవారం సమస్యను పరిష్కరించారు. కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి చార్జ్ చేసారు.ఈ కార్యక్రమాల్లో ఎడి సుధాకర్, ఎఇఇ బాలాజిలు పాల్గొన్నారు.

## ఇద్దరు అరెస్టు... ట్రాక్టర్ స్వాధీనం



శ్రీకాళహస్తి,రూరల్, జూన్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం అరకొత్తూరు గ్రామానికి చెందిన రైతుకు సంబంధించిన ట్రాక్టర్ గత నెల 20న చోరి జరిగింది. ఈ మేరకు రైతు మునివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ సిఐ ఇబ్రహీం సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు. మునివేలు తన ఇంటి ముందు ఐషర్ కంపెనీకి చెందిన రూ.4.5లక్షల విలువ చేసే ట్రాక్టర్ పార్క్ చేసి ఉండగా రాత్రి ఎవరోగుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్ళారని ఫిర్యాదు చేసారు. ఈ కేసుకుస సంబంధించి విచారణ జరపగా ఆదివారం రాత్రి ఇద్దరిని అనుమానంతో అదుపులో తీసుకొని విచారణ జరపగా వారే రొంగతనం చేసినట్లు తేలిందన్నారు. దొరవారి సత్రం మండలం వెదురుపట్టు గ్రామానికి చెందిన విక్రుతమాల చంద్రశేఖర్ (29),బుచ్చినాయుడు కండ్రిగ మండలంపుత్తేరి గ్రామానికిచెందిన మద్దెల సుధీర్(22)లను అదుపులో తీసుకొని వారి నుంచి మునివేలుకు సంబంధించిన అపహరించిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.ఈ కేసుకుస ంబంధించి కానిస్టేబుల్స్ అరుణ్‌కుమార్, ధనంజయ,భానుతేజలు ఎంతో చొరవ చూపి కేసును చేధించారని నిందుతులను అదుపులో తీసుకొని ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## పెన్షన్లను ఇంటి తలుపుతట్టి ఇస్తున్న ప్రభుత్వం : బృందమ్మ



శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త: నిరుపేదలకు అందిస్తున్న పెన్షన్లను ఒకటో తేదీ పొద్దుపొడవక ముందే ఇంటి తలుపుతట్టి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం భారత దేశంలో ఆంధ్ర రాష్ట్రం ఒక్కటే అని మాజీ మంత్రి సతీమణి ప్రస్తుత శాసన సభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ అన్నారు. సోమవారం 28 వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణి కార్యక్రమాలలో ఆమెముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్దిదారులకు ఆమె వివరిస్తూ ఎన్నికల ముందు నిరుపేదలకు ఇచ్చిన భరోసామేరకు ఎన్‌టిఆర్ భరోసా పథకంగా పెన్షన్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందిస్తున్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమాలను విజయ కుమార్ నాయుడు ఏర్పాటు చేయగా వార్డు ఇన్‌చార్జి భాస్కర్‌గౌడ్, నాయకులు అనంద్‌బాబు, గంగిరెడ్డి, గోపినాథ్, మదు,శివ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటరి మహిళ పెన్షన్ అందజేత



శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త: పట్టణంలోని బహాదూరుపేటలో సోమవారం ప్రభుత్వం అందించే పెన్షన్లను తెలుగుదేశం నాయకుడు బాలు డిల్లిబాబు సారధ్యంలో సచివాలయ సిబ్బంది అందించారు. ప్రభుత్వం ప్రతి నెల 1వ తేది ఉదయాన్నే నిరుపేదల ఇళ్ళ వద్దకు పెన్షన్లను చేర్చాలని ఆదేశించారు. అయితే శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం తమ్ముళ్ళను ఇంటివ ద్దకు వెళ్ళి అందించాలని స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశించారు.ఈ మేరకు బాలు డిల్లిబాబు 88వ బూత్ పరిధిలో ఒంటరి మహిళ,వృద్ధాప్యపు పెన్షన్లను ఇళ్ళ వద్దకు వెళ్ళి అందించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



తొట్టంబేడు, జూన్ 1 ప్రభాతవార్త: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. మండలంలోని తంగేళ్లపాలెం పంచాయతీ పరిధిలోగల కత్తివారికండ్రిగ,బసవన్నగుంట గిరిజన కాలనీలలో సోమవారం పింఛన్ల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజనాయుడు,మండల అభివృద్ధి అధికారి సురేంద్రనాథ్, ఏజిపి కమల్ కుమార్,డిప్యూటీ ఎంపీడీవో2 భార్గవ్ పాల్గొని లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హైమవతి,శంకర్ నాయుడు,మణి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ జాతర షురూ!



తొట్టంబేడు, జూన్ 1 ప్రభాతవార్త: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తొట్టంబేడు మండలంలో సోమవారం ఉదయం 6 గంటల నుంచి పింఛన్లను పంపిణీ చేశారు. బయోమెట్రిక్ వేలిముద్ర వేయించుకొని నగదు పంపిణీ చేశారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ మేరకు తొ ట్టంబేడు మండలం సాంబయ్యపాలెం నందు తెలుగుదేశం మాజీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, సీనియర్ నాయకులు గాలి చలపతి నాయుడు సోమవారం పెన్షన్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఆది రెడ్డి,సచివాల సిబ్బంది పాల్గొన్నారు

## ఏర్పేడులో పింఛన్ పంపిణీ



ఏర్పేడు, జూన్ 1 ప్రభాతవార్త: సోమవారం ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామ ఎస్సీ కాలనీ, కోబాక గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. ఆ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు ఆనాడు ప్రతిపక్షంలో పెన్షన్ 4000 చేస్తామని సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన హామీ మేరకు సుమారు 63 లక్షల మందికి ప్రతి నెల 2700 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ ఈ 24 నెలలకాలంలో 70 వేల కోట్లను ఒక సంక్షేమానికి ఖర్చు పెట్టినటువంటి సంక్షేమ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు మన్నసముద్రం టిడిపి నాయకుడు సదా శంకర్ నాయుడు, సీనియర్ నాయకుడు కోపాక మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, పార్టీ నాయకులు నారాయణ శెట్టి,మోహన్,మునిరత్నంరెడ్డి, కృష్ణారెడ్డి, భరత్ నాయుడు వెంకటేష్, చైతన్య, వీఆర్వో మణి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమం ఎన్డీయే తోనే సాధ్యం!



శ్రీకాళహస్తి, జూన్ 1 ప్రభాతవార్త : సంక్షేమానికి కొత్త నిర్వచనాన్ని ఇస్తూ పేదవారి బాగోగులు చూడటమే అసలైన రాజకీయంగా చెప్పడమే కాకుండా, చేతల్లో చేసి చూపుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం సాధ్యం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి యం. ఉమేష్ రావు కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణం లోనిపూసల వీధిలో ఎన్డీయే కూటమి నాయకులు వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, భారతీయ జనతా పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛను పంపిణీ చేశారు.

## పింఛన్ పంపిణీ



ఏర్పేడు, జూన్ 1 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని సీతారామపేట, ఆమందురు, ఏర్పేడు, మనసముద్రం, దుగ్గిపేరి పంచాయతీలలో ఎన్టీఆం భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు మరియు గాలి కృష్ణవేణి,గుణా యాదవ్ కెకె, రమణ, రాచాటి సుబ్రమణ్యం, వై.మనోహర్ నాయుడు ఆ గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం...పాతనేరస్తులు అదుపు

తొట్టంబేడు,జూన్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రి సమీపంలో బాయ్స్‌హాస్టల్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో 68 బీరు బాటిల్స్‌నుస్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సిఐ నాగరాజు సోమవారం తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి వద్ద ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు సంచరిస్తుండగా సందేహం వచ్చి పరిశీలించగా వారి వద్దబీరు బాటిల్స్ ఉన్నట్లు గుర్తించామన్నారు. వారు ముగ్గురు పాతనేరస్థులుగా గుర్తించామన్నారు. ఈ ముగ్గురు గతంలో శ్రీకాళహస్తిలోని ఆర్‌టిసి బస్టాండులో ఓ మహిళ నుంచి రూ.2లక్షల నగదు చోరీ చేసారు. నిందితులు మాణిక్యాల రాములమ్మ అనే రాంబాయి(37) దేరంగుల రమేష్ (39),తమ్మిశెట్టి రేణుకా (25) లను అదుపులో తీసుకున్నామన్నారు.ముగ్గురు నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన వారుగా గుర్తించినట్లు నాగరాజు తెలిపారు. నిందులను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## గ్రీవెన్స్ డేలో అధికారుల గైర్హాజరు!



తొట్టంబేడు, జూన్ 1 ప్రభాతవార్త: ప్రతి సోమవారం నిర్వహించే (గ్రీవెన్స్ డే) ప్రజల సమస్యల పరిష్కారా వేదిక అధికారులు దుమ్మా కొడుతున్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ డే రోజున తహసిల్దార్, ఎంపీడీవో అధ్యక్షత వహించి ప్రజల సమస్యలపై దృష్టి సారించాల్సింది ఉంది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సోమవారం సెలవు అయితే మరుసటి రోజు గ్రీవెన్స్ డే నిర్వహిస్తారు. దీని ప్రకారం రెవెన్యూ పంచాయతీ గృహ నిర్మాణం, వ్యవసాయ, విద్య వైద్యం,సంక్షేమం, సివిల్ సప్లై పోలీస్,విద్యుత్,సర్వేయర్లు హాజరు కావాల్సి ఉండగా కేవలం ఇద్దరు అధికారులు కొంతమంది వీఆర్వోలు మాత్రమే తొట్టంబేడు మండలంలో గ్రీవెన్స్ డే రోజున హాజరవుతున్నారు. గృహ నిర్మాణ హౌసింగ్ సంబంధించిన అధికారులు పత్తా లేకపోవడంతో అర్జీదారులు కార్యాలయం ఎదుట కాపు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గృహ నిర్మాణ అధికారికి చరవాణి ధార సంప్రదించగా ఆమెకు జూమ్ మీటింగ్ అని పెన్షన్ల పంపిణీ అని సమాధానం దాటవేశారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వారు కోరారు.

## పురవీధుల్లో పరివార దేవతల ఊరేగింపు



ఏర్పేడు,జూన్ 1 ప్రభాతవార్త : ఏర్పేడు మండలం పాతవీరాపురంలో జరుగుతున్న 52వ శ్రీకృష్ణ శ్రీ ద్రౌపతి ధర్మరాజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సన్నివేశ ఘట్టం వసంతోత్సవం పరివారదేవతలందరూ అందరి దేవతలు పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగిందని చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు వసంతాలతో దేవుళ్లకు నైవేద్యంగా సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొంగర కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి ముని రంగారెడ్డి,ఎక్స్ ఎంపిటీసీ మునిరత్నం రెడ్డి,పాత గుంట మాధవరెడ్డి, కావాలి బాలాజీ ఇల్లిచెంగారెడ్డి, కొంగర దొరస్వామి రెడ్డి,ఆలయపూజ రవి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.